# భారీ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న వ్యవస్థల పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 10:** భారీ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న వ్యవస్థల పునరుద్ధరణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఖమ్మం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం, పునరుద్ధరణపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

2వ పేజీలో...

సూర్య 18వ వసంతంలోకి...

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 11, సెప్టెంబర్ 2024 8 పేజీలు





- యథేచ్ఛగా ఉద్యోగం చేసుకుంటున్న ప్రబుద్ధులు
- వక్రమార్గంలో నిధులు
- పూర్తిస్థాయిలో సర్టిఫికెట్ల సమర్పణకు మంగళం
- జిల్లాలో పలు ప్రభుత్వ కళాశాలల్లో వెలుగు చూసిన వైనం
- విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం : జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు

# అధ్యాపకుల్లారా....?

## అర్హత గల ధృవపత్రాలేవి....

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) -** సుదీర్ఘ కాలంపాటు కళాశాలల్లో వివిధ క్యాటగిరిల్లో విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమకోర్చి పాఠాలు చెప్పే పంతుల్ల మాట పెడచెవిన పెట్టి విద్యార్థులు పరీక్షల సమయంలో ఒక్కమార్కు తక్కువైతేనే... ఆ పై తరగతులు చదవాలంటేనే వేటు వేస్తారు. అలాంటి ధోరణిలో పాఠాలు చెప్పే పంతుల్లు కొందరు కళాశాలలో భోదించే స్థాయిని బట్టి అర్హత లేకున్న అసలు పూర్తిస్థాయి ధృవపత్రాలు సమర్పించకుండా యథేచ్ఛగా విధులు నిర్వహిస్తున్నారు. ఇలాంటి ప్రబుద్ధుల వ్యవహారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆయా ప్రభుత్వ కళాశాలల్లో ఉద్యోగరిత్యా సమర్పించాల్సిన ధృవపత్రాలను పూర్తిస్థాయిలో ఇవ్వకుండానే ఇతర రాష్ట్రాలకు చెందిన యూనివర్సిటీల నుండి ఏకంగా పీజి సర్టిఫికెట్లను తీసుకువచ్చి సమర్పించి చక్కంగా విధులు నిర్వహిస్తున్నారు.

2లో



# అస్తవ్యస్తంగా డ్రైనేజి వ్యవస్థ

- డ్రైనేజి కాలువలు తీయించండి మహాప్రభో
- సీసీ రోడ్ల పైన వర్షపు నీరు
- ఇలాగైతే వ్యాధులు ప్రబలవా.....
- ఖాళీ స్థలాలలో అడవిలా పెరిగిన పిచ్చి చెట్లు.

**కల్లూరు సూర్య న్యూస్(సెప్టెంబర్10) :** మండల పరిధిలోని పేరువంచ గ్రామ పంచాయతీ లో అన్ని వార్డుల్లో సీసీ రోడ్ల కీ ఇరువైపులా డ్రైనేజ్ లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీలో డ్రైనేజీ కాలువలు తీయాలని గ్రామ ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. అధికారులు వాటిపై దృష్టి పెట్టకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తున్న పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో పలు ప్రదేశాలలో ఎన్నో ఏళ్లుగా ఖాళీ స్థలాలు ఉండి అట్టి స్థలాల లో ఆ యాజమాన్యం ఎటువంటి శుభ్రం చేయకపోవడం తో ఆ స్థలంలో విషపురుగులు నివాసం ఉంటున్నాయి.

2వ పేజీలో...



# ఏఈవోల అరిగోస..

- 4 నెలలుగా క్షణం తీరిక లేకుండా విధులు!!
- అన్ని బాధ్యతలు వారిపైనే
- 4 నెలలుగా క్షణం తీరికలేకుండా వ్యవసాయ విస్తరణ అధికారులు
- పనిభారం తగ్గించాలని విజ్ఞప్తి

**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) పనిభారంతో ఇబ్బంది పడుతున్నారు. మూడు, నాలుగు నెలలుగా క్షణం తీరిక లేకుండా విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక పని పూర్తికాక ముందే, మరో పని అప్పగిస్తుండడంతో ఏ పనిచేయాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. రుణమాఫీతో మొదలైన వీరి కష్టాలు పంటనష్టం సర్వే వరకు కొనసాగుతూనే ఉన్నాయి. రుణమాఫీ మొత్తం గందరగోళం కావడంతో క్షేత్రస్థాయిలో ఏఈవోలు తీవ్ర సమస్యల్ని ఎదుర్కొంటున్నారు.

2వ పేజీలో...

# రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోండి

విజిలెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) -** జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ ప్రభుత్వం చౌకదుకాణాల ద్వారా సరఫరా చేసే బియ్యం, చెక్కర పక్కదారి పట్టకుండా సంబంధిత అధికారులు నిఘా ఉంచాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సూచించారు.

2వ పేజీలో...

## భారీ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న వ్యవస్థల పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి




మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇటీవలి విపత్తు వల్ల అన్ని శాఖలు కలిపి రూ. 729.68 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. సమీక్ష లో శాఖల వారిగా శాశ్వత పునరుద్ధరణ, తాత్కాలిక మరమ్మత్తులకు అయ్యే ఖర్చుపై మంత్రి సమీక్షించారు. యుద్ధప్రాతిపదికన తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు మరుసటిరోజే చేపట్టినట్టు, వ్యవసాయ విద్యుత్ పునరుద్ధరణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. రోడ్డు, కల్వర్టుల మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పంట నష్టం సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. నీటి వనరుల మరమ్మత్తుల్లో వేగం పెంచాలన్నారు. ముంపు ప్రాంతాల వారికి త్రాగునీటి సరఫరా చేపట్టినట్లు ఆయన అన్నారు. అన్ని శాఖలు సమన్వయం తో పనిచేసి, ప్రజల ఇబ్బందులు తీర్చాలన్నారు. ప్రభుత్వం నుండి నష్టపరిహారం వారి వారి ఖాతాల్లో జమకు చర్యలు చేపట్టామన్నారు. పంట నష్టం సర్వే పూర్తి కాగానే, రైతుల ఖాతాల్లో ఎకరాకు 10 వేల చొప్పున జమచేస్తామన్నారు. నష్టపోయిన ప్రతిఒక్కరికి ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఈవోల అరిగోస..

మొదటి పేజీ తరువాయి

రైతులకు నేరుగా అందుబాటులో ఉండడంతో రుణమాఫీ కాని రైతులు ఏఈవోలను నిలదీస్తున్నారు. ఇటు రుణమాఫీ గొడవ నడుస్తుండగానే, మరోవైపు పంటల సాగు నమోదు చేయాల్సిన బాధ్యత కూడా వాళ్లపైనే పడడంతో వారి పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. రేషన్‌కార్డు లేక రుణమాఫీ కాని రైతు కుటుంబాలను నిర్ధారించే బాధ్యతను కూడా ప్రభుత్వం వీరికే అప్పగించింది. దీంతో ఏఈవోలు రైతుల ఇండ్లకు వెళ్లి సర్వే చేస్తున్నారు. తాజాగా కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలు ఏఈవోల కష్టాలను మరింత పెంచాయి. భారీ వర్షాలకు పంటలు నీట మునగడం, కొట్టుకుపోవడంతో నష్ట పరిహారం కోసం సర్వే చేయాల్సి ఉంది. ఈ బాధ్యతను కూడా అధికారులు ఏఈవోలపైనే పెట్టారు. పనిభారం తగ్గించి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# కలెక్టరేట్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి

### నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) –** వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని జిల్లా కలెక్టరేట్‌లో కన్వీనర్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇ.ఇందిర అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. తదుపరి జిల్లా కలెక్టర్ వీరనారి చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర మన భావితరాల వారికి ప్రతీక అని ఆత్మగౌరవం వీరోచితంగా పోరాడిన వనిత తెలంగాణ ముద్దు బిడ్డ అని కులవృత్తిని ప్రోత్సహాకరంగా సాగే సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యాక్రమంలో విద్యాచందన డి.ఆర్.డి.ఒ., కె.చంద్రశేఖర్, జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యానిర్వహణాధికారి, సంజీవరావు, మైనర్టి సంక్షేమాధికారి, రుక్మిణి పౌరసరఫరాల శాఖ, అర్జున్ మైనింగ్, గన్యా, పరిపాలనాధికారి, బి.సి. కమ్యూనిటీ సంఘనాయకులు ఇంద్రాల దుర్గయ్య, చిటికెన ముసలయ్య, అజిత్ కుమార్, ముదిగొండ రాంబాబు, సర్వేశ్, ముదిగొండ కొటేశ్వరరావు, ఎన్.మధు, రాంబాయి, పి.శాంత, కొదుమురి సత్యనారాయణ, కురిమెళ్ళ శంకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అధ్యాపకుల్లారా....?

మొదటి పేజీ తరువాయి

కొందరు ఉపాధ్యాయులు ఉద్యోగరిత్య సమర్పించే సర్టిఫికెట్లను విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా వక్రమార్గంలో సమర్పించి విధులు నిర్వహించడం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలల్లో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. టెన్త్; ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లు సమర్పించకుండా ఏకంగా ఇతర రాష్ట్రాల నుండి పిజి పూర్తి చేసినట్లు సర్టిఫికెట్లు తీసుకువచ్చి విధులు ఎలా నిర్వహిస్తారని విద్యార్థుల తల్లితండ్రులు ప్రశ్నిస్తున్నారు. అర్హతస్థాయిని బట్టి అధ్యపకులు తరగతుల వారీగా బోధన చేయాల్సి ఉండగా తాము ముందుగానే సమర్పించిన సర్టిఫికెట్ల ఆధారంగా అర్హత లేకున్నప్పటికి తరగతులు చెప్పడం విద్యార్థులు భవిష్యత్తుపై మరక ఏర్పడే పరిస్థితి ఎదురవుతుందని ఆరోపిస్తున్నారు. మరికొందరు డిగ్రీ హిందీలో ఫర్ లాక్ మోడీ యూనివర్సిటి నుండి తెచ్చుకున్న సర్టిఫికెట్లు సమర్పించి అర్హతనా..., అనర్హతనా..... తేల్చాల్సిన ఉన్నతాధికారులు కిమ్మనకుండా ఉండటంలో ఆంతర్యామేమిటో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. ఇలాంటి వ్యవహరశైలిని పరిశీలిస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల వారీగా ఉన్న ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకుల ఆధారిత సర్టిఫికెట్లను ఉన్నతాధికారులు పరిశీలిస్తే అసలు విషయం బట్టబయలు అయ్యే అవకాశం లేకపోలేదు.

### సర్టిఫికెట్ల సమర్పణపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం - జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖాధికారి హరావత్ వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలల్లో కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కొందరి సర్టిఫికెట్లు పూర్తిస్థాయిలో సమర్పించలేదని ఈ వ్యవహారంలో విచారణ చేపట్టి రుజువైతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖాధికారి హరావత్ వెంకటేశ్వర్లు సూర్య మేజర్‌న్యూస్‌కు వివరణ ఇచ్చారు. త్వరలోనే జిల్లా వ్యాప్తంగా విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు.

# అస్తవ్యస్తంగా డ్రైనేజి వ్యవస్థ

మొదటి పేజీ తరువాయి

ఆ విషపురుగు లు పక్క ఇళ్లలోకి ప్రవేశించడం అదృష్టవశాత్తు వాటిని గుర్తించి చంపడంతో ప్రాణం హాని తప్పిన సందర్భాలు కోకోల్లలుగా ఉన్నాయి. ఏ సమయంలో ఏం జరుగుతుందో అనే భయాందోళనలో బిక్కు బిక్కుమంటున్నారు గ్రామ ప్రజలు. వర్ష బావ పరిస్థితుల వలన వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ఖాళీ స్థలాలలో దోమలకు నివాసాలుగా మారిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఖాళీ స్థలం యజమానులు కూడా స్థలాలపై దృష్టి సారించకపోవడం వల్ల పిచ్చి మొక్కలు అడువులను తలపిస్తున్నాయి. ఆర్ అండ్ బి రోడ్డు నుండి పంచాయితీ కార్యాలయం వరకు సీసీ రోడ్ల పైన వర్షపు నీరు, ఇళ్ల లో వాడిన మురికి నీరు పంట కాలువ లా సీసీ రోడ్ల పైన ప్రవహించడం జరుగుతుంది. గ్రామం పంచాయితీ లో సరైన డ్రైనేజీలు కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గ్రామములో తేలిక పాటి వర్షాలు పడితే చాలు సీసీ రోడ్ల పైన వర్షపు నీరు పంట కాలువలు



తలిపిస్తున్న వైనం అలాగే వర్షాలు లేని సమయం లో కూడా ఇళ్ల లో వాడిన మురికి డ్రైనేజ్ లు లేక సీసీ రోడ్ల పైనే ప్రవహించడం జరుగుతుంది. గ్రామపంచాయితీ కార్యలయం, స్కూల్ ,దేవాలయం వెళ్ళటానికి ఇది ప్రధాన రహదారి కావడంతో పిల్లలు, పెద్దలు నీళ్ళ లోనే నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి దాపురించిందని తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నట్లు గ్రామ ప్రజలు తెలియజేశారు. ప్రజలు రోగాల బారిన పడకముందే అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోండి

మొదటి పేజీ తరువాయి

మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం-పౌర సరఫరాల శాఖ నుండి జారీ చేసిన జీవో నెం-6లో ఉన్న విధివిధానాలను జిల్లా సమీక్ష సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ళు, రెసిడెన్షియల్ పాఠశాలలకు సరఫరా చేసే సన్నబియ్యం, ఇతర సరుకులు ప్రభుత్వ ఆదేశాల మేరకు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వ హాస్టల్స్, పాఠశాలలు, అంగన్‌వాడీలకు మంజూరు చేసే సన్నబియ్యంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా స్టాక్ రిజిష్టర్స్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేసి సంబంధిత అధికారి సంతకం తీసుకోవలసినదిగా సూచించారు. బియ్యం సరఫరా విషయంలో ఏమైనా ఇబ్బందులుంటే పౌరసరఫరా శాఖ పోర్టల్‌లో కానీ, తనకు గానీ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పిడి విద్యాచందన, డిఈఓ వెంకటేశ్వరచారి, ఇతర జిల్లా అధికారులతో పాటు మహిళ ప్రతినిధి కుసుమ అన్నపూర్ణ, దళిత విభాగం ప్రతినిధి యు.కృష్ణ, దివ్యాంగుల ప్రతినిధి జి.సతీష్ పాల్గొన్నారు.

# సెక్రెటరీని నిర్బంధించిన వ్యక్తిపై కేసు నమోదు

### యస్ ఐ సాయికిషోర్ రెడ్డి..




**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** అతిగా మద్యం సేవించిన వ్యక్తి విధులు నిర్వహిస్తున్న పంచాయతీ సెక్రెటరీ పై దుర్భాషలాడుతూ పంచాయతీ కార్యాలయంలో సెక్రెటరీని నిర్బంధించిన సంఘటన మండల పరిధిలోని రాచూరు పల్లి గ్రామపంచాయతీలో మంగళవారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం లచ్చపురం గ్రామానికి చెందిన తాళ్ల సురేష్ అనే యువకుడు అతిగా మద్యం సేవించి విధులలో ఉన్న రాచూరుపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ రవి పై దుర్భాషలాడుతూ గ్రామంలో బ్లీచింగ్‌లు రోజు చల్లడం లేదని వాగ్వివాదం వేసుకొని పంచాయతీ సెక్రెటరీ రవి ని పంచాయతీ కార్యాలయంలో నిర్బంధించి కార్యాలయానికి తాళం వేయడంతో గ్రామ ప్రజలు అక్కడికి చేరుకొని మద్యం మత్తులో ఉన్న తాళ్ల సురేష్ పై ఆగ్రహం వ్యక్తం చేయగా గ్రామ ప్రజలను కూడా దుర్భాషలాడాడని తెలిపారు. గ్రామ ప్రజలు కల్పించుకొని నిర్బంధంలో ఉన్న పంచాయతీ సెక్రెటరీ ని బయటకు తీసుకొచ్చారని తెలిపారు. ఈ క్రమంలోనే రాచూరుపల్లి పంచాయతీ కార్యదర్శి రవి ఫిర్యాదు మేరకు తాళ్ల సురేష్ పై మల్కారం గ్రామానికి చెందిన మరొక వ్యక్తిపై ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు..

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





### సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

### ఏరియా హాస్పటల్‌ని సందర్శన

**మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్)–** పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం సందర్శించారు. హాస్పిటల్‌ల్లో ఉన్న వసతులను అలాగే హాస్పిటల్లో ఉన్న సిబ్బంది పని తీరుని సమీక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది కి ఎటు వంటి సదుపాయలు కావాలన్నా తాను దగ్గరుండి చూసుకుంటానని, ప్రజలకు మాత్రం మెరుగైన వైద్యం అందించాలన్నారు. డాక్టర్స్, స్టాఫ్ నర్స్‌లు గాని మండల కేంద్రంలోనే అందుబాటులోనే ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న తరుణంలో ఆశ వర్కర్లను అప్రమత్తం చేస్తూ హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజలను ఆరోగ్యం కాపాడేలా చర్యలు చెప్పటాలని వైద్య సిబందికి సూచించారు. తదుపరి అనారోగ్యనికి గురైన పేషెంట్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లు మాట్లాడుతూ వైద్యులు, వైద్య సిబ్బంది పేషంట్ల పట్ల శ్రద్ధ చూపించి మెరుగైన వైద్యం అందిస్తున్నారని తెలియజేశారు. తదుపరి రక్త పరీక్ష కేంద్రాన్ని, దయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించి పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కొరకు వైద్యం పట్ల వందల కోట్లు ఖర్చు చేసిందని, మణుగూరు వంద పడకల హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం అందుతుందని క్రమ క్రమంగా పేషంట్ల ఓపి సంఖ్య 250 నుండి 450 కి చేరిందని హాస్పటల్లో మెరుగైన వైద్య పరికరాల కొరకు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి అన్ని సమకూరుస్తామని, విషజ్వరాలు దృష్టిలో పెట్టుకుని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకికాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఎన్నో త్యాగాల ఫలితమే తెలంగాణ అని, ఆమె చేసిన సేవలు మరువలేని వాన్నారు. ఈ కార్యక్రమాల్లో తహాశీల్దార్,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై చలో హైదరాబాద్ మహాధర్నాను జయప్రదం చేయండి

**తోడేటి నాగేశ్వరరావు, కొండపల్లి శ్రీనివాస్**




**ఇల్లందుటౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 30న ఎస్ సి సి డబ్ల్యూ యు రెండు సంఘాలు హైదరాబాదులో నిర్వహించే మహా ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ సి సి డబ్ల్యూ యు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ తోడేటి నాగేశ్వరరావు,రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం ఇల్లెందు జెకె సివిల్ కాంట్రాక్ట్ కార్మికులతో నిర్వహించిన ప్రచార మీటింగులో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల బోనస్ ను చెల్లించాలని, పర్మినెంట్ చేయాలని,హెచ్ పిసి వేతనాలు అమలు చేయాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ సి సి డబ్ల్యూ యు రాష్ట్ర నాయకులు ఆదెర్ల అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సైదా మల్లిక,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న గొల్లగూడెం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం




**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని చిన్న గొల్లగూడెం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి వేడుకలలో భాగంగా మూడవ రోజు అయినటువంటి సోమవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుర్రం మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాట నృత్యాలతో, భక్తి పాటలతో గ్రామంలోని వీధులలో గణేష్ మహారాజ్‌ను ఊరేగించి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలోనే గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పవన్ కుమార్, గుర్రం వెంకటేశ్వరరావు, జగన్మోహన్ రావు, వెంకటేశ్వరరావు, జాన్ బాబు, శ్రీను చిమట మధు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడిని అప్పగించిన టీఆర్ఎస్ నేత ఖాజా పాషా



**ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)–** తాను చదువుకుంటున్న హాస్టల్లో నుండి బయటికి వచ్చి 20 కిలోమీటర్ల దూరంలోనే గ్రామానికి నడుచుకుంటూ వెళ్లాలని దారి తప్పిన ఒక బాలుడిని టీఆర్ఎస్ నాయకులు కాజా చేర తీసి బంధువులకు అప్పచెప్పారు. వివరాల్లోకి వెళితే టేకులపల్లి మండలం, లక్ష్మీపురం గ్రామానికి చెందిన మన్విత్ అనే బాలుడు ఇల్లందు పట్టణంలోని ఎస్టి హాస్టల్లో చదువుకుంటున్నాడు. అయితే ఇంటికి వెళ్లాలన్న ఆలోచనతో హాస్టల్ సిబ్బందికి ఎవరికి చెప్పకుండా కాలినడకన రెండు కిలోమీటర్ల దూరం లోని కరెంట్ ఆఫీస్ సెంటర్ కు చేరుకున్నాడు. అక్కడనుండి కొత్తగూడెం వైపుకు వెళ్ళకుండా ఖమ్మం ప్రధాన రహదారిపై నడుచుకుంటూ లలితాపురం గ్రామ వద్దకు చేరుకోగానే ప్రజలకు అనుమానం వచ్చి టీఆర్ఎస్ నాయకులు కాజా పాషాతో చెప్పగా ఆ బాలుడిని చేరదీసి వివరాలు సేకరించగా టేకులపల్లి మండలంలోని లక్ష్మీపురం గ్రామమని ఆ బాలుడు చెప్పాడు. దీంతో ఆ బాలుని ఫోటో, వివరాలను సామాజిక మద్యమాల్లో ప్రచారం చేయగా వెంటనే బాలుడికి సంబంధించిన బంధువులు వచ్చి తీసుకుని వెళ్లినట్లు కాజా పాషా చెప్పారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిజాంపేటకు చెందిన గంగారపు ప్రవళిక కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల రాము, పోటు రవి, తాటి బిక్షం, చుక్క నాగరాజు, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**ఇల్లందుటౌన్ సూర్య (మేజర్ న్యూస్)–** చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఇల్లందు కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం ప్రభుత్వంలో తన భూమికి పన్ను చెల్లించడానికి నిరాకరించిందని,తన భూమిని లాక్కోవడానికి జమీందారులు చేసిన కుట్రలను ఎదిరించి నిలిచిందని జమీందారులను దేశ్ ముక్ ల పై విరోచితంగా పోరాడి ఎదురొడ్డి న నిప్పు ఖనిక చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మొట్టమొదటి మహిళా నాయకురాలు అని ఆయన తెలిపారు. చాకలి ఐలమ్మ తెలంగాణ వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత అని ఎమ్మెల్యే కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా ప్రతి ఏటా నిర్వహిస్తుందని తెలిపారు. విసనూర్ జమీందారు కు చెందిన 100 మంది గుండాలను ఎదిరించి తన పంట ఫలాలను భూమిని రక్షించుకున్న వీరమాత చాకలి ఐలమ్మ అని తెలిపారు. నేటి స్త్రీలు చాకలి ఐలమ్మ ధైర్యాన్ని పునికి పుచ్చుకోవాలని ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మునిసిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,హరి హర క్షేత్రం పాలక మండలి చైర్మన్ గద్దే సదానందం, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డే డానియల్, ప్రధాన కార్యదర్శి జాఫర్, పట్టణ సీనియర్ నాయకులు బోల్ల సూర్యం, ఆదివాసి రాష్ట్ర నాయకులు ఈసం నరసింహారావు, నాయకులు పందిళ్ళ వెంకన్న,రజక సంఘం రాష్ట్ర నాయకుడు కంచర్ల శ్రీనివాసరావు,బోలో రే సూర్యం,తాటి బిక్షం,కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి,అకిరాజు గణేష్, కాసర్ల శ్రీనివాస్, ఆలేటి భాస్కర్, మేస్త్రి ఐఎన్టియుసి నాయకుడు వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఓఎస్డి పారితోష్ పంకజ్

### గోదావరి వరదలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)-** భద్రాచలంలో వినాయక చవితి నవరాత్రుల నిమజ్జన ఏర్పాట్లను ఓఎస్డి పారితోష్ పంకజ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయనసూచించారు. పారిశుద్ధ పనులు పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భక్తుల కొరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గజాయితగాళ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు అధికారులకు సహకరించాలన్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉండటం వలన ప్రజలు కరకట్టవైపు రాకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

## ఐఐహెచ్‌టికి కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు సూచించడం శుభ పరిణామం

### సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన పద్మశాలి నేతలు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఐఐహెచ్‌టికి స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని నిర్ణయించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పట్టణ పద్మశాలి సంఘం ఇల్లందు అధ్యక్ష కార్యదర్శులు ఊసకోయల రాజేశ్వరరావు, గంగుల రఘుబాబులు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం పట్టణ పద్మశాలి సంఘం ఇల్లందు కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం నాంపల్లి లలిత కళాతోరణంలో అఖిలభారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులు హాజరైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఐ.ఐ.హెచ్.టికి కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని నిర్ణయం శుభ పరిణామమని కొనియాడారు. కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలను తెలంగాణ రాష్ట్రం గుర్తించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేనేత పరిశ్రమకు రూ 290 కోట్ల రుణాలు ప్రకటించడంతో ఈ నిధులను అర్హులైన పద్మశాలీలు వినియోగించుకోవాలని సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం ఇల్లందు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో ఎంపి రఘునందర్‌రావు పర్యటనను విజయవంతం చేయండి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు కె.వి.రంగా కిరణ్



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా జిల్లాలోని రాష్ట్ర, జిల్లా స్థాయి, వివిధ మోర్చా, 5 నియోజకవర్గ కన్వీనర్లు 30 మండలాలకు చెందిన అధ్యక్షులు మండల కార్యవర్గ నాయకులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కె.వి.రంగాకిరణ్ పిలుపునిచ్చారు. ఈ నెల 11న జరిగే కార్యక్రమం కొత్తగూడెం పాత బస్ డిపో నుండి కొత్తగూడెం క్లబ్ వరకు బైక్ ర్యాలీతో ప్రారంభమై కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా నాయకులు ముఖ్యఅతిథి సమావేశంలో పాల్గొని మాట్లాడనున్నారని తెలిపారు. తదనంతరం కార్యకర్తల అందరికీ దిశా నిర్దేశం చేస్తారు. బుధవారం జరిగే ఎంపి పర్యటనలో జిల్లాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు కన్వీనర్ పోనిశెట్టి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్లు తాటిపాముల ఐలయ్య, బైర నిర్మలదేవి, మండల అధ్యక్షులు గొడుగు శ్రీధర్‌యాదవ్, భూక్యా రాజేష్‌నాయక్, మాలోత్ గాంధీ, పాల్వంచ మండల అధ్యక్షుడు క్రాంతి, పాల్గొన్నారు.

# భద్రాచలం ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

### గిరిజన గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

### విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

### గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** గత వారం రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం ఏజెన్సీ లోని అనేక గ్రామాలలో విష జ్వరాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తక్షణమే భద్రాచలం ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని, గిరిజన గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, విష జ్వరాలు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎం.బీ.నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు, వరదలకు విష జ్వరాలతో ఇంటికో మనిషి మంచాన పడ్డారని డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలగు విష జ్వరాలు ప్రభలుతున్నాయన్నారు. భద్రాచలం కేంద్రంగా ఉన్న ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌తో పాటు భద్రాచలం ఏజెన్సీలోని అన్ని పీ.హెచ్.సి లలో డాక్టర్లు ఉండేలా చూడాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో విష జ్వరాలకు సంబంధించిన అన్ని రకాల రక్తపరీక్షలు నిర్వహించాలన్నారు. కురుస్తున్న భారీ వర్షాలకు అనేక గ్రామాలు వరద ముంపుకు గురవుతున్నాయని ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీల ద్వారా ప్రత్యేకంగా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా, వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, ఎన్ .నాగరాజు, యు జ్యోతి, కుంజా.శ్రీనివాస్ జీవనజ్యోతి ,సిహెచ్. మాధవరావు, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ఘనంగా చిట్యాల ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**అశ్వాపురం, సూర్య(మేజర్‌న్యూస్)-** మండలపరిధిలోని మొండికుంట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపిటిసి కమటం నరేష్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రజక సంఘం నాయకులు చెన్నూరి అంతయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ నిజాం సర్కారు అండతో రెచ్చిపోయిన భూస్వాములు, దొరల దేశ్ ముఖ్‌లు, రాజకర్ల, పటేల్, పట్వారీల పెత్తనాన్ని, దౌర్జన్యాలను, అరాచకాలను ఎదిరించి కాల్మోక్త బాంచన్ దొర అన్న చేతులే బందూకులు చేత బట్టి భూస్వాముల, దొరల, దేశ్ ముఖ్‌ల రాజకర్ల, పటేల్ పట్వారీల గుండెల్లో రైలు పరుగెత్తించి, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత, వీరనారి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ తెలంగాణ చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక సొసైటీ చైర్మెన్ తుక్కనీ మధుసూదన్ రెడ్డి, పాములు,కొప్పుల శ్రీనివాసరెడ్డి, సోమ రాజేష్ రెడ్డి, అవనిగంటి సుగుణమ్మ, సమ్మయ్య, సైదులు, పొడకంటి సురేష్, తోట నర్సయ్య, నూతలపాటి, చిటికెన రమేష్, నాగేశ్వరావు, చెన్నూరి సంపత్, మరోజు కృష్ణమాచారి, కోసూరి రాములు, రెడ్డిరాజుల సైదులు, ముప్పు మహేష్, సాయి, నవీన్ పాల్గొన్నారు.

# పీహెచ్సీలో అన్ని నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు

### అబ్బుగూడెంలో ప్రత్యేక వైద్య శిబిరం.. పీహెచ్సి వైద్యాధికారి కె ప్రియాంక





**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-** ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని నిర్ధారణ రక్త పరీక్షలు చేస్తున్నారని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిహెచ్సి వైద్యాధికారి కే ప్రియాంక పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి దగ్గు, జలుబు, జ్వరం, సాధారణ వ్యాధులకు పరీక్షలు చేసి ఔషధాలను అందజేశారు. జ్వర పీడితుల నుండి రక్తనామోనాల సేకరించి ల్యాబ్‌కు పంపించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ దోమల నివారణ చర్యలు చేపట్టాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్పపీడన ద్రోని వలన అధికంగా వర్షాలు కురవడంతో గ్రామంలో వైరల్ జ్వరాలు వస్తున్నాయని, ప్రజలు భయాందోళన గురి కావాల్సిన అవసరం లేదని, ప్రైవేట్ వైద్యుల దగ్గరికి వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దన్నారు. ఎర్రగుంట పిహెచ్సి వైద్యశాలలో అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారని అవసరమైన వాళ్ళు వైద్య లను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచిం చారు. గ్రామంలో ఎవరు డెంగ్యూతో మరణించ చలేదని గ్రామ ప్రజల ఆందోళన చెందవల సిన అవసరం లేదన్నారు. వర్షాకాలం దృశ్య ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, దోమల నివారణలో భాగంగా ఇంటి పరిసరాల్లో నీటి నిలవలేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రకాష్ రావు, సుశీల, జయలక్ష్మి, రాందాస్, కోటేశ్వరావు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్..



**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) -** వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. భద్రాచలం లో గోదావరి ముంపుకు గురికానున్న లోతట్టు ప్రాంతాలలో మంగళవారం కలెక్టర్ పర్యటించారు. భద్రాచలంవద్ద గోదావరి సాయంత్రము 6 గంటలకు 48.6 అడుగులకు చేరుకోవడంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సెకండ్వార్నింగ్ జారీ చేశారు. మంగళవారం ఉదయం7 గంటలకు గోదావరి 43 అడుగులకుచేరుకోవడంతో అధికారులు మొదటి ప్రమాదహెచ్చరిక ప్రకటించగా సాయంత్రం 5 గంటలకు 48. 2 అడుగులకు చేరుకున్న నేపథ్యంలో కలెక్టర్ రెండవ ప్రమాదహెచ్చరిక జారీ చేశారు. ఎగువ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తునవరద నీరు గోదావరిలోకి వచ్చి చేరడంతో గోదావరిఇంకా పెరిగే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాలప్రజలు అప్రమత్తంగా ఉండాలని , ప్రభుత్వ య ం ం త్ర ా ం గ ా న్ని అప్రమత్తం చేశారు. ఈ క్రమంలో భద్రాద్రి ఏజెన్సీ గోదావరి పరివాహక ప్రాంతాలలో ప్రధాన రహదారుల పైకి వరద నీరు చేరడంతో ఏజెన్సీలో రాకపోకలు నిలిచి పోయి రవాణాకు అంతరాయం ఏర్పడింది.. అధికారులు గోదావరి వరదలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు చేరవేయాలని లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## ఖమ్మం మున్నేరు వరద బాదితులకు దుస్తులను అందజేయుటకు సిద్ధం చేసిన వ్యాను



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 10 :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షా లకు ఖమ్మం లో మున్నేరు వాగు పొంగి ప్రవహిస్తున్న విషయం పాఠకులకు విదితమే. అందులో భాగంగా మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన చెన్నూరు ప్రభుత్వ పాటశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ ఆద్వర్యంలో తన దైన శైలిలో సేవా కార్యక్రమాల భాగంలో చెన్నూరు , కల్లూరు గ్రామాలలో పలువురు దాతలను సహాయం కోసం వారిని సంప్రదించ గమానవతా దృక్పథంతో చేసిన సహా యార్థం మంగళవారం దాతలు ఇచ్చిన దుస్తులను మండల యం పీ డీ ఓ చంద్రశేఖర్ చేతులు మీదుగా దుస్తులను వ్యాను ద్వారా ఖమ్మం మున్నేరు వరద బాధితులకు అందజేయడానికి వారు పయణ మయ్యారు. ఈ విధంగా బట్టలు సేకరించిన వాల్ ఆఫ్ కైండ్నెస్ నిర్వాహకులు దంతాల సుధాకర్, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధి ఇమ్మడి చిన వీరభద్ర రావు,ఉపాద్యాయులు కోడిశాన విజయ్ కుమార్ లను అభినందించారు.అనంతరం దంతాల సుధాకర్ మాట్లాడుతూ, ప్యాంట్ షర్ట్ లు, చీరలు, చిన్నపిల్లల బట్టలు, దుప్పట్లు, అత్యధిక సంఖ్యలో వ్యాన్ నిండా క్రొత్తవి, పాతవి సేకరించినట్లు ఈ రోజు ఖమ్మం లో వరద బాధితులకు అందించనున్నట్లు తెలిపారు. సహకరించిన ఆర్య వైశ్య సంఘం కల్లూరు ప్రతినిధి ఇమ్మడి చిన వీరభద్ర రావు, ఉపాద్యాయులు విజయ్ కుమార్ , అమర్లపూడి చక్రవర్తి, గగులోత్ సీతారాం మరియు దాతలు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## వరద బాదితుల సహాయం అందించిన నారాయణపురం ప్రజలు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి మండలం, నారాయణపురం గ్రామ ఆధ్వర్యంలో మన ఖమ్మం కోసం మనం అంటూ ఖమ్మం వరద భాదితులకు సహాయం చేస్తూ సుమారు 150 మంది కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు నారాయ ణపురం గ్రామం నుండి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆటో ద్వారా ఖమ్మం పంపిస్తున్న సందర్బంగా వరద భాదితులకు సహాయం చేస్తున్న నారాయణపురం గ్రామ ప్రజలను, కాంగ్రెస్ నాయకులను అభినంధించి, వరద భాదితులకు సహాయం చెయ్యటానికి సత్తుపల్లి నియోజకవర్గం నుండి ప్రజలు ముందుకు రావాలి అని పిలుపునిచ్చిన సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఈ కార్యక్రమం లో నారాయణపురం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని మండల పరిధిలోని గోవిందా పురం( ఎల్) గ్రామంలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 8 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గత రెండు రోజుల క్రితం విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని మధిర సివిల్ సప్లై నాయబ్ తహసీల్దార్ అక్కిరాజు రామచంద్రరావుకు సమాచారం అందించారు. గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన షేక్ పెంటు సాహెబ్ అనే వ్యక్తి గత కొంతకాలంగా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం నిర్వహిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. పట్టుబడ్డ ఎనిమిది క్వింటాళ్ల బియ్యంతో పాటు సదరు వ్యక్తిని స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. స్థానిక ఎస్సై మధుబాబు అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచిన వ్యక్తిపై మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భ ంగా సివిల్ సప్లై నాయబ్ తహసీల్దార్ అక్కిరాజు రామంచంద్రరావు మాట్లాడుతూ పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం నిల్వ ఉంచిన, పక్కదారి పట్టించిన, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

### సింగరేణి బాధితులకు న్యాయం జరగకపోతే

# సింగరేణి యాజమాన్యంతో పోరాటానికి ఐనా సిద్ధం...

### -ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్







**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామ కాలనిల్లో సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ వల్ల తీవ్రంగా పగిలిపోయిన ఇల్లు కారణం గా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్న కిష్టారం ప్రజలకు వర్షా ప్రభావం వల్ల ఇల్లు పై కప్పు లు, ఇంటి గోడలు కూలిపోవటం తో కిష్టారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో " పునరావేశ " కేంద్రం ప్రభుత్వం ఏర్పాట్లు చెయ్యటంతో కిష్టారం నిరాశ్రయులను కలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అనంతరం కిష్టారం గ్రామం లో కూలిన ఇల్లులను మరియు పగిలిన ఇల్లులను స్వయంగా ఇంటి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరిని కలుసుకొని వారి ప్రస్తుత పరిస్థితులను తెలుసుకున్న ఎమ్మెల్యేడాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అనంతరం కిష్టారం ప్రభుత్వ పాఠశాల లో పునరావేశ కేంద్రం లో ఉంటున్న కిష్టారం సింగరేణి బాధితులను కలుసుకొని వారి బాధలు తెలుసుకున్నరు. సింగరేణి బాధితులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ మాయ మాటలు, మోసపూరిత హామీలు వల్ల ఈరోజు కిష్టారం గ్రామ కాలనీ లో ఉండటానికి నిలువు నీడ కూడా లేకుండా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఎప్పుడు ఈ ఇల్లు సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ వల్ల ఇల్లు కూలి ఎన్ని ప్రాణాలు పోతాయో అని బయపడుతున్నాము అని కన్నీటి తో ఎమ్మెల్యే మరియు సత్తుపల్లి సింగరేణి జీఎం ,పీవో కి తెలియజేసారు.ఏళ్ల తరబడి ప్రభుత్వాలు, సింగరేణి ఆఫీస్ లు చుట్టూ తిరిగిన న్యాయం జరగలేదు అని ముకుమ్మడిగా వారి ఆవేదన ను ఎమ్మెల్యే గారికి తెలియజేసారు.ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ కిష్టారం ప్రజలు బాధలు మా ఇంటి బాధగా భావించి మీ కష్టాల్లో తోడుగా ఉంటాము అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు ఐనా రోజు నుండి ఈరోజు వరకు సింగరేణి యాజమాన్యం తో మరియు అధికారులు తో మీ ఇబ్బందులు, హామీలు గురించి మాట్లాడుతున్నాము అని తెలిపారు.. ఇదే ఇంకా ఆఖరి అవకాశం ఇస్తున్నాము .రెండు నెలల్లో సింగరేణి యాజమాన్యం సింగరేణి బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం చెయ్యకపోతే అందరి కంటే ముందు మీతో కలిసి పోరాటానికి వస్తాము అని కిష్టారం ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రస్తుత పరిస్థితిని రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి , జిల్లా మంత్రివర్యులు లు, సింగరేణి సీఎండీ ,ఖమ్మం జిల్లా కలెక్టర్ మరియు సింగరేణి యాజమాన్యం కు తెలియజేసి బాధితులకు న్యాయం చెయ్యటానికి కృషి చేస్తాము అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సింగరేణి జీఎం , సింగరేణి పీవో , ఆర్డీఓ, ఎమ్ఆర్వో, సీఐ, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ , సింగరేణి ఉద్యోగులు మరియు కిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు....

# వరద బాధిత ఫోటో వీడియో గ్రాఫర్ కుటుంబాలకు 14 లక్షల ఆర్థిక సహాయం

**ఖమ్మం, సూర్య బ్యూరో**





ఖమ్మం నగరం చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో మున్నేరు వరద సృష్టించిన బీభత్సానికి ఖమ్మం ఫోటోగ్రాఫర్ కుటుంబాలు కూడా తీవ్ర నష్టాల పాలయ్యాయి. ఖమ్మం ఫోటోగ్రఫీ యూనియన్ నాయకులు ప్రతీ ఇల్లు తిరిగి నష్టల భారిన పడిన వారిని పరామర్శించి వారిలో 44 కుటుంబాలను బాధితులుగా గుర్తించి వారికి సహాయం చేశారు.జిల్లా యూనియన్ ఫండ్, రాష్ట్ర యూనియన్ ఫండ్, ఖమ్మం ఫోటో గ్రాఫర్స్ విరాళాలు,రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మండలాల, జిల్లాల నుండి ఫోటోగ్రాఫర్స్ విరాళాలు,ఎల్ఈడి ఓనర్స్ అసోసియేషన్స్ విరాళాలు, ఇతర దాతల నుండి సేకరించిన మొత్తం విరాళాలు సుమారు పద్నాలుగు లక్షలు ఇవ్వడం జరిగింది. ఇందులో తక్షణ సహాయం గా మొదటి విడత 26 మందికి ప్రతీ ఒక కుటుంబానికి 35,000/- రూపాయల నగదు, 9 మందికి రెండవ విడత 25,000/-,9 మంది సభ్యత్వం లేని వారికి 8,500/, 3000 రూపాయల విలువగల నిత్యావసర సరుకులు,మస్తాన్ సినిమాటోగ్రాఫర్, కార్తిక్, శివ కుమార్ బృందం తరపున 1500/- విలువ గల సరుకులు కొన్ని సరుకులు మరియు రఘునాథపాలెం అసోసియేషన్ తరుపున దుప్పట్లు పంపిణీ చేసారు. జిల్లా అధ్యక్షులు నాగరాజు దేవర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం స్థానిక జూబ్లీక్లబ్ లో జరిగింది. తుమ్మల యుగంధర్ , కార్పొరేటర్ కమర్తపు మురళీ ముఖ్య అతిధులుగా పంపిణి కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు హుస్సేన్ ,జిల్లా కోశాధికారి ఆర్ కె బాబాయ్ , ఖమ్మం పట్టణ అధ్యక్షులు కమఠం రఘు , సెక్రెటరీ ఖాజబాబా , కోశాధికారి నీరుడు తిరుపతి రావు ,జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ ,టౌన్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్, రూరల్ మండలం అధ్యక్షులు మల్లెల వీరన్న , ఖమ్మం టౌన్ కమిటీ సభ్యులు పవన్, అఖిల్, సతీష్ రెడ్డి,సంతూ, లాస్య అంజి, శివ ఖమ్మం టౌన్ మాజీ అధ్యక్షులు బండారు శేషగిరి ఎల్ఈడి.అసోసియేషన్ అశోక్ వెంకట్, గణేష్ సైదులు , రూరల్ మండలం గౌస్,రవి రఘునాథ పాలెం మండలం సెక్రెటరీ యాసీన్ , భద్రం బాలాజీ నాయక్, ఖమ్మం సీనియర్ ఫోటో గ్రాఫర్స్ ఆర్ యస్ మురళీ, పూజ వెంకట్ తదితరులు పాల్గొన్నారు. సహాయం పొందిన 44 కుటుంబాలు ఆపద కాలంలో వారిని ఆదుకున్నందుకు గాను ఫోటోగ్రాఫి యూనియన్ కి , ప్రతీ ఫోటో గ్రాఫర్ కు, ఇతర దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ గారు ఫోటోగ్రాఫి యూనియన్ ను అభినందించారు, అలాగే యూనియన్ కు అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు.

అలాగే ఆపద కాలంలో మేము ఉన్నాము అంటూ తమ వంతు సహాయం చేసిన ప్రతీ ఒక్క ఫోటోగ్రాఫర్ మిత్రులకు,వివిధ జిల్లాల అసోసియేషన్లకు,రాష్ట్ర అసోసియేషన్ కు ఖమ్మం అసోసియేషన్ వారు ధన్యవాదములు తెలియజేశారు

# ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2కోట్లు అందజేసిన ఖమ్మం ఎంపీ

– హైదరాబాద్ రేస్ క్లబ్ తరపున మరో డైరెక్టర్ నరసింహా రెడ్డితో కలిసి సీఎంకు చెక్కు



**ఖమ్మం, సూర్య బ్యూరో**

ఇటీవలి భారీ వర్షాలు, వరదలకు పలు ప్రాం తాల్లో ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లగా..వారిని ఆదుకు నేందుకు.. ప్రభుత్వానికి తనవం తుగా చేయూత నిచ్చేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ముందుకొచ్చారు. హైదరాబాద్ రేస్ క్లబ్ డైరెక్టర్ అయిన ఎంపీ మరో డైరెక్టర్ నరసింహా రెడ్డి తో వెళ్లి ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిశారు. రేస్ క్లబ్ తరఫున రూ. 2కోట్ల విరాళ చెక్కును ఇచ్చారు. వరద బాధితుల కోసం పెద్దమొత్తంలో అందజేయడం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేసి.. వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# 65 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన దయాకర్ రెడ్డి





**ఖమ్మం, సూర్య బ్యూరో**

ప్రయివేటు, కార్పొరేట్ హాస్పి టళ్లలో చికిత్స పొం దిన పేదలను ఆర్థి కంగా ఆదుకు నేం దుకు రాష్ట్ర ప్రభు త్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల చెక్కులతో పాటు వైరా నియోజకవర్గంలోని సింగరేణి , మధిర నియోజకవర్గంలోని చింతకాని, ముదిగొండ మండలాలకు సంబంధించిన మొత్తం 65 మంది చెక్కులను లబ్ధిదారులకు క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ స%శీ%దర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని తెలిపారు. అర్హులందరికీ జాప్యం లేకుండా.. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, జిల్లా నాయకులు చావా శివరామ కృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, మద్ది కిషోర్ రెడ్డి, మందపల్లి నాగమణి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంపటి రవి, శేఖర్ రెడ్డి, నాగేశ్వరరావు, డీవీఆర్ బాబు, ఉమ్మినేని కృష్ణ, ఇమ్మడి తిరుపతి రావు, కోట వెంకటేశ్వర్లు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శప్రాయురాలు చాకలి ఐలమ్మ

## –సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శప్రాయురాలు చాకలి ఐలమ్మ అని సత్తుపల్లి గౌరవ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు మంగళవారం నాడు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ లో గల బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీస్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ తో కలిసి గౌరవ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ లు కలిసి గజమాలను వేసి చిట్యాల ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ, సిపిఎం, ఉద్యోగ సంఘాలు, తోపాటుగా ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, మైనార్టీ సంఘాలు, వివిధ ప్రజాసంఘాలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక గౌరవ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ వివక్ష, అణిచివేతకు వ్యతిరేకంగా స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం పోరాడి బహుజన కులాల కీర్తిని పతాక స్థాయికి చేర్చిన నిప్పు కనక చాకలి ఐలమ్మ అని వారు కొనియాడారు. గత బి .ఆర్. ఎస్ నాయకులు అనేకమంది చాకలి ఐలమ్మ యొక్క స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని చెప్పి ఆమె యొక్క ఆశయాలను మర్చిపోయారని వారు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల కోసమే పనిచేస్తుందని చాకలి ఐలమ్మ యొక్క ఆశయాలను ముందుకు తీసుకుపోతుందని వారు తెలియజేశారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు



శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరితగతిన కులగలను చేపట్టాలని తద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, సిపిఎం నాయకులు పాండురం గారావు తదితరులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ యొక్క పోరాటాలను, త్యాగాలను స్మరించుకున్నారు సిపిఎం నాయకులతో వచ్చిన కళామడలి అక్కడికి వచ్చినటువంటి నాయకులను ఆటపాటలతో అలరించారు అనంతరం సత్తుపల్లి పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో ధోబి కానా లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పింగిలి సామెల్, మాల మహానాడు నాయకులు సుదర్శన్, రిటైర్ ఉద్యోగస్తుల సంఘం నాయకులు వైకుంఠ రావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్య క్షులు మల్లెలు శ్రీనివాస్, రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు వీరువాడ నాగభూషణం, రజక సంఘ నాయకులు బలుసుపాటి దను,టోపీ శ్రీను ,బాలాజీ, తో పాటుగా వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

# ఎటువంటి అపశృతులు జరగకుండా గణేష్ నిమజ్జనం చేపట్టాలి

**ఖమ్మం, సూర్య బ్యూరో**

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు త్రీ టౌన్ పరిధిలో గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీస్ స్టేషన్ లో మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అపశృతులు దొర్లకుండా పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్ ( అడ్మిన్ ) విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన కాలవడ్డు మరియు ప్రకాష్ నగర్ సమీపంలోని వినాయక నిమజ్జనం ప్రాంతాన్ని(మున్నేరు కాలువ) అడిషనల్ డిసిపి నరేష్ కుమార్ (అడ్మిన్) టౌన్ ఎసిపి రమణమూర్తి సిఏఆర్ ఏసిపి సుశీల్ కుమార్ త్రీ టౌన్ సిఐ రమేష్ , రిజర్వ్డ్ ఇన్స్పెక్టర్ కామరాజు సందర్శించారు. గణేష్ ప్రతిమ లను మున్నేరు కాలువ నీటిలో నిమజ్జనం చేయడాన్ని పర్యవేక్షించడంతో పాటు . ఎలాంటి ఘటనలకు తావు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని టౌన్ ఏసిపి కి మరియు 3 టౌన్ సిఐ కి, ఎస్సైలకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా... నిమజ్జనం ప్రాంతాలలో వృద్ధులు, పిల్లలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. నిమజ్జన ప్రక్రియ కు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బారికేడ్లు ఏర్పాటు చేయడం తో పాటు గజ ఈతగాళ్లను అందుబాటులో



ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆ రహదారి గుండా వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కల్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని సూచించారు.

జిల్లా అదనపు డిసిపి నరేష్ కుమార్ వెంట ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి , ఆర్మ్డ్ రిజర్వుడు ఏసిపి సుశీల్ కుమార్, మూడో పట్న ఇన్స్పెక్టర్ రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ మఠం హైదరాబాద్ వారిచే వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**ఖమ్మం: సూర్య మేజర్ న్యూస్...**



ఖమ్మంలో మున్నేరు వరద బాధితులకు ఖమ్మం గురుదక్షిణ క్యాంపస్ లోని వివేకానంద ఇన్స్టాప్ హ్యూమన్ ఎక్సలెన్స్ లో నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రామకృష్ణ మఠం బాధ్యులు శ్రీ పూజనా నంద స్వామీజీ పాల్గొని వితరణ కిట్లు అందజేశారు. మున్నేరు పరివాహ ప్రాంతాల లో క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి స్థాయిలో నష్టం జరిగిన 500 మంది బాధితులకు 25 కేజీల బియ్యం, కందిపప్పు, నూనె, సబ్బులు , సర్ఫ్ , కారం, పసుపు, బ్లాంకెట్స్ బకెట్ అండ్ మగ్గు కూడిన కిట్టును ఇవ్వడం జరిగింది. స్వామీజీ మాట్లాడుతూ ఖమ్మంలో జరిగినటువంటి విపత్తు చాలా బాధాకరమని చాలామంది నిరాశ్రయుల య్యారని వారి సహాయార్థం నిత్యావసర వస్తువులు సంబంధించిన కిట్టు ఇచ్చి తమ వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు . ఖమ్మం వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ డైరెక్టర్ శ్రీ వాసుదేవరావు మాట్లాడుతూ ఖమ్మంలో ఇంతకు ముందు చూడని వరదలు రావడం తమ ఇన్స్టిట్యూట్ ద్వారా రకరకాల శిక్షణ తరగతులను తెలుపుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు శ్రీ కేశవలాల్ పటేల్, బోనాల రామకృష్ణ, చంద్రశేఖర్, సీతారాంబాబు, జయంతి పటేల్, రాముడు, అశోక్, సుధాకర్, భద్రం, చారి, నాగేశ్వరరావు, స్నేహ, కళ్యాణి, లలిత వాలంటీర్స్ పాల్గొన్నారు.

## భారీ వర్షాలు,వరదలు దృష్ట్యా ప్రజా ఆరోగ్యం విషయమై

# ప్రభుత్వం ప్రతిష్ట చర్యలు తీసుకుంటుంది





### –జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్

**ఖమ్మం, సూర్యా బ్యూరో సెప్టెంబర్ 10:**
భారీ వర్షాలు, వరదల దృష్ట్యా ప్రజారోగ్యం విషయమై ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. జిల్లాలో ఏఎన్సి నమోదులు వంద శాతం చేపడుతూ, వారిని వైద్య, ఆరోగ్య శాఖచే నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో వచ్చే 15 రోజుల్లో డెలివరీ అంచనా తేదీ వున్న గర్భిణీలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గర్భిణులతో ప్రతిరోజూ టచ్ లో ఉండి, వారి ఆరోగ్య విషయమై సలహాలు సూచనలు చేస్తూ, సాధారణ ప్రసవానికి చేపట్టాల్సిన చర్యలపై వారికి అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చుట జరుగుచున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో వచ్చే 15 రోజుల్లో 444 మంది గర్భిణుల డెలివరీ అంచనాలున్నట్లు గుర్తించి, వారిపట్ల ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రస్తుత వరదల సందర్భంలో ఈ గర్భిణీల్లో 7 మంది డెలివరీలు జరిగాయన్నారు. ఇట్టి వారిని వైద్య, ఆరోగ్య సిబ్బంది





108, 104 వాహనాల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి ప్రసవాలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అంచనా డెలివరీ తేదీ ఉన్న గర్భిణీలు సమయానుసారంగా వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది సలహాలు, సూచనలు పాటించాలని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 896 వైద్య బృందాలతో 2,96,642 కుటుంబాలను సందర్శించి, 10,45,774 మంది ఆరోగ్య సర్వే చేశామన్నారు. ఇందులో 9,299 మందికి జ్వరం, 379 మందికి డయేరియా ఉన్నవారికి చికిత్స అందించామన్నారు. 65,832 మందికి మందులు అందించినట్లు, 510 మందికి మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. భారీ వర్షాలు, వరదల దృష్ట్యా ప్రత్యేక వైద్య









శిబిరాలు, ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తూ, నిరంతరం అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందిస్తున్న వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

# మున్నేరు వంతెనలపై 24x7 ట్రాఫిక్ విధులు









**ఖమ్మం, సూర్య బ్యూరో.**
మున్నేరు వంతెనలపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా 24x7 పర్యవేక్షిస్తున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు తెలిపారు. ఖమ్మం నగరంలో కొని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రకాష్ నగర్ మున్నేరు వంతెన స్పాన్ బెరింగ్ పక్కకు జరగడంతో మరమ్మత్తుల కోసం వంతెనపై రాకపోకలు నిలిపివేశారని, ఈ నేపథ్యంలో మిగిలిన రెండు వంతెనలపై పెరిగిన ప్రయాణికుల రద్దీ దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నియంత్రించాలనే ఉద్దేశ్యంతో కాల్వవడ్డ మున్నేరు వంతెన, కరుణగురి వంతెనపై ట్రాఫిక్ విధుల కోసం 26 మంది అదనపు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కేటాయించారని తెలిపారు.

సీపీ ఆదేశాల మేరకు కాల్వవడ్డ మున్నేరు కరుణగురి వంతెనలపై ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్ కాకుండా షిఫ్ట్ డ్యూటీలతో 24x7 వాహనాల రాకపోకలు క్రమబద్ధీకరిస్తున్నామని తెలిపారు.

## మనస్థాపనతో వివాహిత ఆత్మహత్య



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
మనస్థాపనతో వివాహిత మహిళ ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. ములకలపల్లి మండలం రాసన్నపేట గ్రామానికి చెందిన వాడే సురేష్ భార్య నాగమణి పెనుబల్లి మండలం మండల పాడు గ్రామంలోని కోళ్ల ఫారం లో పనిచేస్తున్నారు. వాడే సురేష్ భార్య నాగమణి (28) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుందని తీవ్ర మనస్థాపంతో సోమవారం రాత్రి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. భర్త సురేష్ గమనించి హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. మంగళవారం ఉదయం పరిస్థితి విషమించడంతో ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు మృతురాలి భర్త తెలిపాడు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

## నాస్(ఎన్. ఏ.ఎస్) నిర్వహించే
## మోడల్ పరీక్షను పరిశీలించిన ఎం.ఈ.ఓ, వై.ప్రభాకర్

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
విద్యార్థుల ఉజ్వలభవితే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నాయి. ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాలను తరగతి వారీగా మదింపు చేసే ప్రక్రియ నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎన్ఏఎస్%-%నాస్)ను ప్రతి మూడేళ్లకోసారి నిర్వహిస్తాయి. చివరగా 2021లో జరిపాయి. తాజాగా 2024లో నిర్వహించనున్నాయి. దీని ఆధారంగా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు, ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాన్ని అంచనావేసి, విద్యాప్రణాళికలు అమలుచేస్తాయి. నాస్ సర్వేకు ముందుకు స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వేను మండల స్థాయిలో చేపట్టనున్నాయి. దీనిలో భాగంగా సోమవారం మధిర మండల పరిధిలోని రాయపట్నం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో జరిగిన మోడల్ నాస్ పరీక్షలను మండల విద్యాశాఖ అధికారి వై. ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలిగితే ప్రభుత్వ లక్ష్యమన్నారు.విద్యార్థుల సామర్థ్యం, ఉపాధ్యాయులు అందించే శిక్షణను పరిశీలించేందుకు నాస్ సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలు ప్రతీ మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో 3, 6, 9 తరగతుల విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు.కావున అందరు ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను గుర్తించి వారి



విద్యా ప్రమాణాలు మెరుగుపడే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం నవంబర్ నెలలో కేంద్ర ప్రభుత్వం 3,6, 9 తరగతుల వారికి నాస్ ఎగ్జామును నిర్వహిస్తుందని, ఈ పరీక్షలలో మధిర మండలం మంచి ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాయపట్నం పాఠశాలలో ఎగ్జామ్ జరిగే తీరును చూసి సంతృప్తి వ్యక్తం చేసినారు. మరియు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసిభోజనం చేసినారు. ఈ కార్యక్రమంలో టీ.వీ. ఎం కాంప్లెక్స్ సి ఆర్ పి సిహెచ్. ప్రభాకర్, పాఠశాల హెచ్ఎం డేవిడ్ రాజు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో హక్కులను సాధించాలి

### – ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
తెలంగాణ వీరనారీ చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి ని పెనుబల్లి మండల రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు పంతంగి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఎం, పౌర హక్కుల సంఘం, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని వీఎం బంజర్ గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ తల్లి వీరనారి, ఉద్యమమే ఊపిరిగా పేదల అభివృద్ధే ధ్యేయంగా ఎట్టిచాకిరి విముక్తిని పారద్రోలి, భూమి కోసం,భుక్తి కోసం పోరాడిన ధీశాలి జాతి ఆణిముత్యం తల్లి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు, గాయం తిరుపతిరావు, కాంగ్రెస్ నాయకులు బుర్ర కోటేశ్వరావు, పౌర హక్కుల సంఘం నాయకులు కాటినేని శ్రీనివాసరావు, తడికి మాల చిరంజీవి, మల్లెల శ్రీనివాసరావు, తాండ్ర రాజేశ్వరరావు, నాగమణి, సండే సత్యం మిద్దె స్వామి, పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి

## -సిపిఐ ఎంఎల్ మాస్ లైన్




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** గత వారం రోజుల నుండి రాష్ట్రంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విపరీతమైన వర్షాలు కురిసిన క్రమంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా రాష్ట్ర ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం కోరారు.మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిక్షం మాట్లాడారు. గత వారం రోజుల నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విపరీతమైన వర్షాలు బీభత్సం సృష్టించాయని, ఈ వర్షాల కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోయారని, పంట, ఆస్తి నష్టం లక్షల్లో జరిగిందని ఆవేదన వ్యక్తం చేసారు. నష్టపోయిన వారిని రాష్ట్ర ప్రభుత్వ అధ్యయనాయేసి ప్రజలకి సరైన ఆర్థిక సాయం అందించాలని సందర్భంగా కోరారు. ఇదే క్రమంలో అధిక వర్షాలు మూలాన ముఖ్యంగా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, మండలాలలో ఉన్న పీహెచ్సీ హాస్పిటల్లో సరైన సదుపాయాలు కల్పించాలని, పూర్తిస్థాయిలో డాక్టర్ల నియమించాలని ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందించాలని సందర్భంగా కోరారు. పజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. అధిక వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలను రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ డివిజన్ సభ్యులు జిల్లా సభ్యులు బానోత్ ధర్మ వైగోపాలరావు, పెద్ద బోయిన సతీష్, రామ్ చందర్, చంద్రశేఖర్ రాజశేఖర్. జ్యోతితదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడుకి ఘన నివాళి



**పాల్వంచ రూరల్,సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ మలిదశ తెలంగాణ ఉద్యమంలో అనేక నిర్బంధాలు, పోలీసు కేసులు ఎదుర్కొన్న తెలంగాణ ఉద్యమ కారుడు ముద్దంగుల శ్రీనివాస్ (55) అంత్యక్రియలు మంగళవారం స్థానిక కేసీఆర్ నగర్ స్వర్గధామంలో నిర్వహించారు. సోమవారం గుండెపోటుతో స్థానిక కెసిఆర్ నగర్‌లో మృతి చెందిన శ్రీనివాస్ మృతదేహానికి తెలంగాణ ఉద్య మకారులు, పలువురు ప్రముఖులు నివాళులు అర్పించగా, మంగళవారం మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మంజూర్, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర నాయకులు చంద్ర నరసింహా రావు, లోగాని శ్రీనివాసరావులతో పాటు స్థానికులు బొల్లం భాస్కర్, మాలోత్ కోటి, ఆనంద్, బానోత్ వీరు నాయక్ తదితరులు నివాళులు అర్పించారు. కేసీఆర్ నగర్ నుంచి స్మశాన వాటిక వరకు ని ర్వహించిన అంతిమ సంస్కారా నికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు.నవభారత్ ప్రాంతంలో నాయకుడిగా గుర్తింపు పొందిన శ్రీనివాస్ అన్ని కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనేవాడని ఎన్ ఎండిసి ఐఎన్టీయూసీ అధ్యక్షులు బాలు నాయక్ అన్నారు. శ్రీనివా స్ అంతిమ సంస్కారంలో లోగాని శ్రీనివాస్, ఎండి మంజూరు తదితరులు పాడె మోసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# ఫోక్సో కేసులో ఇద్దరికి జైలు

**-మొదటి ముద్దాయికి 20 ఏళ్ల జైలు -రూ.50 వేల జరిమానా**

**-రెండో నిందితునికి 10 ఏళ్ల జైలు**

**ఖమ్మం,సూర్య బ్యూరో సెప్టెంబర్ 10 :** కామేపల్లి పోలీస్ స్టేషన్ లో 2019లో నమోదైన ఫోక్సో కేసులో నిందితులపై నేరం రుజువు కావడంతో కేసులోని మొదటి ముద్దాయికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ మంగళవారం ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.ఉమాదేవి తీర్పు చెప్పారు. మండలంలోని కొత్త లింగాల గ్రామానికి చెందిన నిందితులు పండగ నాగేంద్రబాబు (మొదటి ముద్దాయి), వండగ రాంబాబు ( రెండో ముద్దాయి) లపై ఫోక్సో చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ లోని సెక్షన్ల కింద కేసు నమోదైంది.ఫిర్యాది కుమార్తె కాలేజీకి ఆటోలో వెళుతున్నప్పుడు నిందితులు మైనర్ బాలికను అడ్డగించి, ఆమెను బెధిరించి,ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారని 2019 నవంబర్ 8న కామేపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.కామేపల్లి పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయమూర్తి నిందితులపై నేరం రుజువు కావడంతో మొదటి ముద్దాయి వండగ నాగేంద్రబాబుకు 20 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ.50 వేల జరిమానా విధించారు. రెండో ముద్దాయికి 10 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.డి. ఇర్షాద్ వాదించగా, లైజన్ ఆఫీసర్ కె. మోహన్రావు, హెూంగార్డు చిట్టిబాబు విచారణకు సహకరించారు.

# ఉపాధ్యాయులు విధినిర్వహణలో సెల్ ఫోన్ వాడకం నిషేధం- ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-** ఉపాధ్యాయులు విధినిర్వహణలో సెల్ ఫోన్ వాడకం కూడదని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే స్వగ్రామమైన గండుగులపల్లిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తను చిన్నతనంలో ఈ పాఠశాలలోనే చదువుకున్నానని తను ఈ స్థాయిలో ఉన్నానంటే ఆ రోజుల్లో చదువుచెప్పిన గురువుల ప్రోత్సహం చాలా విలువైనదని తన బాల్యాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు పాటలు భోదించే సమయంలో పాఠశాల విధినిర్వహణలో ఉన్నప్పుడు ఎట్టిపరిస్థితులలో కూడా సెల్ ఫోన్ఉపయోగించవద్దన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు నేటి నుండి ఇది వర్తిస్తుందని, అత్యవసరం అయితే తప్ప మిగిలిన సమయంలో సెల్ ఫోన్ ఉపయోగించవద్దన్నారు. ముందుగా గండుగులపల్లి అన్ని ప్రభుత్వ పాఠశాలలనుంచేఈకార్యక్రమం మొదలు పెట్టానని తెలిపి ఉపాధ్యాయులతో సెల్ ఫోన్ వాడాభోమని తీర్మానం చేపించారు.నియోజకవర్గంలో ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పని చేసి ఉత్తమ ఫలితాలు సాధించి నియోజకవర్గాన్ని విధ్యారంగంలో ముందుంచాలని విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే క్షమించేది లేదని తెలియజేసారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# కానిస్టేబుల్ రమణారెడ్డి అంత్యక్రియలు



**పాల్వంచ రూరల్,సూర్య(మేజర్ న్యూస్)-** ఈనెల 6వ తేదీన భద్రాచలం గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసిన జిల్లా క్లూస్ టీం కానిస్టేబుల్ శీలం రమణారెడ్డి అంత్యక్రియలు మంగళవారం బంధువులు, స్నేహితు లు, అభిమానుల అశ్రునయనాల నడుమ నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి భద్రాచలం సమీపంలోని నెల్లిపాక వద్ద గోదావరిలో రమణారెడ్డి మృతదే హాన్ని కనుగొన్న జాలరులు కు టుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసులు మృత దేహాన్ని భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అక్కడ పంచనామా నిర్వహించిన అనంతరం పాల్వంచ పట్టణంలోని పోలీస్ క్వార్టర్ లో నివాసముండే రమణారెడ్డి ఇంటికి అంబులెన్స్ లో తరలించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన రమణారెడ్డి అభిమానులు, స్నేహితులు, బంధు వుల అశ్రునయనాల నడుమ అంతిమ సంస్కారాలు నిర్వ హించారు. పట్టణంలోని ప్రధాన మార్కెట్ గుండా మృతదేహాన్ని కేటీపీఎస్ హిందూ స్మశాన వాటి కకు తరలించారు. రమణారెడ్డి కుమారుడు రాహుల్ రెడ్డి తండ్రి చితికి నిప్పంటించారు. రమణా రెడ్డి ఎంతో సౌమ్యుడని పలు వురు పేర్కొన్నారు. ఐదు రోజుల పాటు రమణారెడ్డి మృతదేహం కోసం గాలించిన కుటుంబ సభ్యు లు, పోలీసుల ఉత్కంఠకు ఎట్టకే లకు తెరపడింది.

# ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసినవారు శిక్షా తప్పదు.. గ్రామాధికారి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్10) సింగరేణి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే చట్టరీత్యా శిక్షార్హులవుతారని కారేపల్లి గ్రామపం చాయతీ కార్యదర్శి తిలక్ కిషోర్ అన్నారు.ఆర్ అండ్ బి పరిధిలోని మల్టి లేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్‌కు సంబంధించిన సుమారు మూడు సంవత్సరాల వయసు గల మొక్కను అనుమతులు లేకుండా నరికివేసిన లకావత్ గణేష్,ఎనికే ఉపేందర్ లకు శుక్రవారం 5000 రూపాయలు జరిమానా విధిస్తూ నోటీసులు జారీ చేశారు. కాగా సదరు వ్యక్తులు సోమవారం గ్రామపంచాయతీలో జరిమానాను చెల్లించి రసీదులను పొందారు.ఈ సందర్భంగా కార్యదర్శి తిలక్ కిషోర్ మాట్లాడుతూ..ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడొద్దని,ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే జరిమాణాలు భారీగా విధిస్తామని,దీంతో పాటుగా వారిపై పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# నేడు వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలంపాట

## – ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్

**కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) -** వివిధ సారా కేసుల్లో పట్టుబడిన వాహనాలను బుధవారం వేలం పాటను నిర్వహించనున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ నెల 11న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో నిర్వహించబడునని, వాహనాలు కొనుగోలు చేయదలచిన వారు ఉదయం 11 గంటల లోపు స్టేషన్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ వేలంపాటలో పాల్గొను వారు తమ ఆధార్‌కార్డు, పాన్‌కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

# జై లంభోధర.... రాంనగర్‌లో గణనాధునికి దీపాలంకరణ



**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) -** గణేష్ నవరాత్రోత్సవములను పురస్కరించుకొని మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని రాంనగర్‌లో ఏర్పాటు చేసిన గణనాధునికి దీపాలంకరణ సుందర శోభయానంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9 రోజుల పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులు తమ కోరికలు సిద్దించాలని కోరుకుంటారు. 9 రోజుల పాటు వివిధ అలంకరణలో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వహకులు కోటేశ్వరి, సీమకుర్తి ప్రియాంజలి, మేఘన, శారద, స్వరాంజలి, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు వరదల వలన ప్రాణ, ఆస్తి, పంట నష్టాల బాధితులను ఆదుకోవాలి

## –ఆవునూరి మధు సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

:తుఫాను వలన ప్రాణ ఆస్తి పంట నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం, వ్యక్తిగత దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. ఈ సందర భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరు మధు పాల్గొని మాట్లాడారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత పది రోజుల నుండి తుఫాను వలన విస్తారంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని వర్షాల వరదల మూలంగా మున్నేరు వరద ప్రవాహంతో ఖమ్మం నగరం అతలాకుతలం అయిందన్నారు.ఖమ్మం నగరంలోని రాజీవ్ గృహకల్ప, కరుణగిరి, బొక్కలగడ్డ, సారధినగర్, మోతీనగర్, జలగంనగర్, ప్రకాష్ నగర్, దానవాయిగూడెం, రామన్నపేట, ధమసలాపురం, కవిరాజునగర్ తదితర ప్రాంతాలలో ఇళ్లలోకి నీరు చేరి కొన్ని ఇండ్లు కొట్టుకుపోయని, ఇండ్లలో విలువైన సామాన్లు, బట్టలు కొట్టుకుపోయాయని, జిల్లాలో ఇప్పటికే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని ,జిల్లావ్యాప్తంగా వ్యవసాయ పంటలు వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న, పెసర తదితర పంటలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పశువులు, మేకలు, కోళ్లు, చేపలు సైతం కొట్టుకొని పోయి చనిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది. కావున జిల్లా వ్యాప్తంగా జరిగిన ప్రాణ, ఆస్తి, పంట నష్టాల బాధితులను వెంటనే సమగ్రమైన సర్వేలు నిర్వహించి ఆదుకోవాలని కోరారు.తుపాను వరదలలో కొట్టుకొని పోయి చనిపోయిన వారికి 25 లక్షలు, గాయపడిన వారికి 5 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలని,ఖమ్మం నగరంలో అనేక ప్రాంతాలలో నష్టపోయిన ప్రజలకు ఆస్తి నష్టం అంచనావేసి పరిహారం అందించాలని,జిల్లా వ్యాప్తంగా వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, పెసర తోపాటు దెబ్బతిన్న అన్ని పంటలకు సర్వే చేసి నష్టపరిహారం అందించాలని,.ఆహార పంటలకు 25000, వాణిజ్య పంటలకు 50,000 నష్టపరిహారం అందించాలని,జిల్లా వ్యాప్తంగా ప్రధానంగా ఖమ్మం నగరంలో ఇండ్లు కోల్పోయిన వారికి వెంటనే ఇండ్లు మంజూరు చేసి కట్టించాలని,జిల్లా వ్యాప్తంగా పశువులు, మేకలు, కోళ్లు, చేపలు తదితర చనిపోయిన జంతు నష్టాలను సర్వే చేసి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం రాజేంద్రప్రసాద్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి, జిల్లా సెక్రటేరియట్ సభ్యులు షేక్ ఖాసిం, వై ప్రకాష్, ఐ వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు వివి రావు, మోహన్ రావు, జీ రమేష్, పి లక్ష్మక్క, ఎస్ సుదర్శన్, పి వెంకన్న, వై జానికి, మాతంగి రామస్వామి, యం ఉమాశంకర్, మస్తాన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షా తుఫాన్‌తో నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలి..

## –సర్వే జరిపి ఆదుకోవాలని సీపీఐ(ఎం) వినతి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్10)భారీ తుఫాన్ దెబ్బకు నష్టపోయిన రైతులకు పంటలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. తుఫాన్‌తో నష్టపోయిన పంటలను అధికారులు వెంటనే సర్వే జరిపి ప్రభుత్వానికి నివేధిక ఇవ్వాలనికోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయాధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్షాలతో పత్తి, మిర్చి, వరి, మొక్కజన్న వంటి పంటలకు తీరని నష్టం వాటిల్లిందని, రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించక పోతే గుండె చెదిరే అవకాశం ఉందన్నారు. రైతులు పంటలు నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వారి పంటలను అధికారులు సర్వే జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కోరారు. రైతులు రూ.వేలాది పెట్టుబడి పెట్టిన పంటలు నష్టపోయారని వారికి ఎకరాలు రూ.25 వేలు పరిహారం ఇవ్వాలని కోరారు. కోతలకు గుర్రై, మేట వేసిన పోలాల బాగు చేసుకోవటానికి రూ. 50వేలు అందించాలన్నారు. వర్షాలకు విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌పార్మర్లు దెబ్బతిన్నాయని వాటిని వెంటనే పునరుద్దించాలన్నారు. ప్రభుత్వ రుణమాఫీ వర్తించక, పెట్టుబడికి రైతు భరోసా ఎకరాకు రూ. 15వేలు ఇవ్వక రైతులు ప్రభుత్వంపై అగ్రహంగా ఉన్నారని, ఆ అగ్రహం ఉద్యమంగా మారకముందే రైతు భరోసా, రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాసీపీఐ(ఎం) మండల కార్యదర్శి కె.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, ముండ్ల ఏకాంబరం, తుపాకుల దర్గులు, అజ్మీర లచ్చిరాం, భూక్య సరిరామ్, సక్రు, రాములు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన :ఎమ్మెల్యే రాందాస్ నాయక్





**వైరా.సూర్యమేజర్ న్యూస్::–**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో ఇటీవల గురించిన భారీ వర్షాలకు వరద మంపు కు దెబ్బతిన్న ప్రాంతాలపై నియోజకవర్గ స్థాయిలోని అన్ని శాఖల అధికారులతో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మండలాల్లో వరద ముంపుకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి రహదారులు బిల్డింగులు ముంపు గురైన కుటుం బీకులు ఆస్తులు నష్టం పై అధికారులను అడిగి తెలుసుకున్నారు భారీ వర్షాలకు వరద ముంపులో ఎంతవరకు నష్టం జరిగిందో అంచ నా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరారు అధికా రులు మండలాల స్థాయిలో అంచనా వేసి సమగ్ర నివేదిక అందించాలని కోరారు వైరా నియోజకవర్గంలో వరద ముంపుకు గురైన కుటుంబాల ఆదుకునేందుకు ఆమనీ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో మూడు లక్షల రూపాయలు విలువైన నిత్యవసర వస్తువులను ఎమ్మెల్యేకు అందజేశారు వీటిని మండలాల వారీగా పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు సమావేశంలో మండల అధికారులు పార్టీ నాయకులు ఫౌండేషన్ నిర్వాహకురాలు ఆమని ప్రధాన కార్యదర్శి అక్బర్ జాయింట్ సెక్రటరీ వెంకట్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

# సువిధ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో వరద బాధితులకు సరుకులు పంపిణీ



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

సువిధ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తరపున కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా మోక్షితాస్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ద్వారా గత పది సంవత్సరములుగా చేస్తున్న స్వచ్ఛంద సేవ కార్యక్రమంలో భాగంగా ఆస్నా తుఫాన్ వరద బాధితులకు బియ్యం , కందిపప్పు , మంచి నూనె , సబ్బులు వంటి నిత్యవసర సరుకులు 30 వేల రూపాయలు విలువ గలిగిన సామాగ్రిని దాదాపుగా 200 కుటుంబాలకు ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ చిట్యాల కిషోర్ బాబు , సభ్యులు యలగందుల స్నేహ , లగడపాటి రాజేష్ , మంకెనపల్లి వీరభద్రం , గోవర్ధన్ , హేమ , సంధ్యారెడ్డి , సంధ్య , శ్రావణి , రమేష్ తదితరులు పాల్గొన్నారు .

# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన

## –: ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**వైరా.సూర్యమేజర్ న్యూస్::–**

వైరా పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వైరా ఎమ్మెల్యే నాయక్ నంతరంమాట్లాడుతూవీర తెలంగాణ రైతాంగ ఉద్యమకారిణి వీర వనిత చాకలి ఐలమ్మ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషిచేసిన చాకలి ఐలమ్మ చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించటం కోసం అందరం కృషి చేయాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పురపాలక చైర్మన్ సూతకాని జైపాల్, పార్టీ సీనియర్ నాయకులు పాలేటి నరసింహారావు, రాంపూడి రోశయ్య, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, పల్లపు కొండలు, పణితి శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, బిసి సెల్ మండల అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, కర్నాటి హనుమంతరావు, కోసూరి శీను, ధారావత్ శంకర్ నాయక్, బండారు నాగరాజు, ఏదునూరి శ్రీను(బుజ్జి), నర్వనేని అశోక్, ముత్యాల కోటేశ్వరరావు, గుర్రాల రాజు, కోటేష్ నాయక్, తేజావత్ స్వామి, వైరా మున్సిపల్ కమిషనర్ చింత వేణు, పాల్గొన్నారు.

# విపత్తులో పేదలకు గౌసుద్దీన్ ఆపన్న హస్తం ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 10)తుఫాన్ విపత్తులో దిక్కుతోచని స్థితిలో ఉన్న పేదలకు బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకులు ఎస్కె.గౌసుద్దీన్ తన అపన్న హస్తాన్ని అందిస్తూ పేదల పెన్నిధిగా నిలుస్తున్నాడు.వర్షాలతో కూలి పనులు లేక ఇబ్బందులు పడుతున్న 100 పేద కుటుంబాలకు తానున్నానంటూ ముందుకు వచ్చి మంగళవారం దుస్తులను అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ధనవంతుడు కాక పోయినా గుణవంతుడిగా తనకున్న దాంట్లో పేదలకు సాయం చేస్తూ ముందుకెళు న్నాడు.గౌసుద్దీన్ సహాయానికి పేదలు అనందం వ్యక్తం చేస్తూ చల్లా ఉండాలని దీవిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఖలిలూల్లాఖాన్, సద్దాం, కొమ్ము ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుపల్లి డబల్ ఇండ్లలో అధికారుల విచారణ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్10) మండలంలోని వరద ముంపుకు గురైన పేరుపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంగళవారం అధికారులు సందర్శించారు. ఇండ్లకు చేరిన వరదలతో చదువుల పరంగా జరిగిననష్టాన్ని అధికారులు సేకరించారు. సర్టిఫికెట్లు కోల్పోయిన విద్యార్థులు,నిరుద్యోగులకు వెంటనే సర్టిఫికెట్లు అందించాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాలతో అధికారులు విచారణ చేపట్టారు. పేరుపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ మునకలో విద్యార్థులు, నిరుద్యోగులకు చెందిన ఎలాంటి ధృవీకరణ పత్రాలు నష్టపోలేదని బాధితులు అధికారులకు తెలిపారు. ఈ విచారణలో కార్యదర్శి నిరంజన్,ఈజీఎస్ ఏపీవో సుధీర్,ఐకేపీ సీసీ పగడాల పుష్ప,టీఏ లు వసంత్, నాగేంద్రబాబు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్యాకింగ్ పరిశీలన



**సూర్య ప్రతినిధి ఖమ్మం సెప్టెంబర్ 10**

వరద బాధితుల సహాయార్థం, తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేయనున్న నిత్యవసర వస్తువుల ప్యాకింగ్ కార్యక్రమాన్ని. మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచనలతో ఖమ్మం లో నేతలు మంగళవారం పర్యవేక్షించారు. యువ నేత తుమ్మల యుగేందర్ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# 31 డివిజన్‌లో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

వరద బాధితుల కోసం ఖమ్మం నగరంలోని 30 వ డివిజన్ లో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి బి.జే.పి.జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద వరద బాధితులను నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు, బ్రాహ్మణ బజారులో వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు , శ్రీమతి ఉప్పల శారద , మారుతి వీరభద్ర ప్రసాద్, మంద సరస్వతి , అల్లిక అంజయ్య అంకటి పాపారావు , తదితరులు పాల్గొన్నారు.

# పెత్తదారులపై పిడికిలెత్తిన వీరనారి మణి ఐలమ్మ

## -సింగరేణిలో ఘనంగా ఐలమ్మ వర్ధంతి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్10)తెలంగాణ వీర వనిత భూస్వామ్య పెత్తందారులపై పిడికిలెత్తి పోరాడిన వీరనారి చిట్యాల(చాకలి) ఐలమ్మ అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఐలమ్మ 39వ వర్ధంతిని కారేపల్లి బస్టాంజ్ సెంటర్ లో నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి ప్రజాసంఘాల నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా కే.నరేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రవ ంలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం చిట్యాల ఐలమ్మ వీరోచితంగా పోరాడరన్నారు. కమ్యూనిస్టు నాయకత్వం పిలుపుమేరకు ఎర్ర జెండా చేతబట్టి పాలకుర్తి చుట్టుపక్కల గ్రామాల ప్రజలను చైతన్యపరిచి నైజాం అరాచకాలను ధైర్యంగా ఎదుర్కొన్ని దున్నే వారికే భూమి అంటూ నినదించిన ధీశాలి అని కొనియాడారు. ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, ముండ్ల ఏకంబరం, ముక్కా సీతారాములు, జూపల్లి కృష్ణ, ఎండీ హనీఫ్, అరెల్లి శ్రీరాములు. వెంకటేశ్వర్లు, రాంబాబు, రాయుడు, గౌతం పాల్గొన్నారు.

# అమ్మపేట గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ మహాసభలు





**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**

ముదిగొండ మండలం, అమ్మపేట గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ మహాసభలో భాగంగా పార్టీ జెండా ఆవిష్కరణను సిపిఎం పార్టీ గ్రామ సీనియర్ నాయకులు ఎస్కె సైదులు ఆవిష్కరించారు. అనంతరం దండా వెంకటేశ్వరరావు అధ్యక్షతన శాఖ మహాసభ జరిగినది. నూతన కార్యదర్శిగా నంబూరు వెంకటేశ్వరరావును ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరావు మాట్లాడుతూ పార్టీ మండలాల మహాసభల షెడ్యూలు ప్రారంభమైనవి తెలియజేశారు. ఈ నెల మొత్తం శాఖ మహాసభలు జరుగుతాయని వచ్చే నెలలో జిల్లా రాష్ట్ర జాతీయ మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభల నేపథ్యంలో పార్టీ యొక్క ప్రతిష్టను పెంచే విధంగా మహాసభలు జరగాలని రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో మన పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం ఈ మహాసభ లు ఉత్సాహపూరితంగా జరపాలని ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలను వదిలి మోసపు మాటలతోటి పరిపాలన కొనసాగిస్తున్నాయి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ 100% పూర్తి చేస్తామని 50% కూడా రైతు రుణమాఫీ జరగలేదు అదేవిధంగా 6 గ్యారంటీల విషయాని కూడా సక్రమంగా అమలు కావటం లేదు కానీ గొప్పలు మాత్రం గొప్పగా చెప్పుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యుడు టిఎస్ కళ్యాణ్, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రాయలసీ నివాసరావు, వేల్పుల భద్రయ్య. రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వరరావు ఊటుకూరు గోపయ్య ఊట్కూరు ఎలగొండ మొనగాల గురవయ్య బొడ్డు రాంబాబు వల్లభి రవికిరణ్ యాలాద్రి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత,వ్యవసాయ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు చిత్రపటములకు పాలాభిషేకం



**సూర్య ప్రతినిధి ఖమ్మం సెప్టెంబర్ 10**

హైదరాబాదు లలిత కళాతోరణంలో జరిగిన చేనేత కార్మి కుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మికులు వివిధ బ్యాంకులలో తీసుకున్న 30 కోట్ల రూపాయల ఋణాలు మాఫీ చేస్తున్నట్లు, ఐ ఐ హెచ్ టి కు కొండ లక్ష్మణ్ బాపూజి పేరు పెట్టినందుకు చేనేత కార్మికుల పాత బకాయిలు 290 కోట్లు మంజూరు చేసినందుకు ,చేనేత కార్మికులు ఎన్ని సంవత్సరాలు నేసినా అన్ని సంవత్సరాలు చేనేత భీమా వర్తిస్తుంది అని, టెస్కో ఎన్నికల జరిపించేందుకు ఆదేశాలు జారీ చేసినందుకు, ముఖ్యమంత్రి కి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటములకు ఖమ్మం లో మంగళవారం పాలాభిషేకం చేయడం జరిగింది. తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు, ఖమ్మం కార్పొరేటర్ కమర్తపు మురళి పాల్గొని ముఖ్యమంత్రి, మంత్రి కి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు, తాటి శీను, పెండెం జనార్ధన్, బండారు శీను ,పిల్లలమర్రి కొండలరావు, దుస్సా సత్యనారాయణ ,పులిపాటి సంపత్ ,గుడ్ల శీను, గుడ్ల వీరభద్రం , మసనం సీతారామయ్య, గురు లింగం, దార్న రాజశేఖర్, బండారు, దాసరి వెంకటేశ్వర్లు, పారుపల్లి సత్యనారాయణ, కుసుమ హనుమంతరావు, బండారు కనకయ్య, ఊరుకొండ చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార కమిటీ తరపున వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార కమిటీ జాతీయ అధ్యక్షులు శ్రీ కే అయ్యప్ప దాస్, జాతీయ కార్యదర్శి శ్రీ బేతి తిరుమల్ రావు ల సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున వరదల వల్ల నిరాశ్రయులైన పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం లోని రాకాసి తండా గ్రామంలో ప్రతి ఇంటికి వస్త్రములు మరియు నిత్యవసర వస్తువులు వితరణ చేయడం జరిగింది. గ్రామంలోని ప్రతి ఇంటికి చీర, లుంగీ, టవల్ తో పాటుగా బియ్యం పప్పు దినుసులు మంచి నూనె తదితర వస్తువులు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు టి. వి. పుల్లంరాజు, ఉపాధ్యక్షులు నాల్ల గుర్వేశ్, జాయింట్ సెక్రెటరీ దురిశెట్టి భాస్కర్,పి ఆర్ ఓ సాగర్ గౌడ్, జోనల్ సెక్రెటరీ ఇస్లావత్ నగేష్ ఖమ్మం జిల్లా కార్యదర్శి చిర్ర రవి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు భయాన సంతోష్ కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సాయిలు, జాతీయ కార్యదర్శి సిరిసెట్ రాజేష్ తదితర ఏబీఏపీ కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# గురుకులాల్లోఖాళీ సీట్ల ప్రవేశాలకు స్పాట్ కౌన్సిలింగ్

## – జిల్లా సమన్వయాధికారి ఎం.రాజ్యలక్ష్మి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ వారి ఆదేశానుసారం ఖమ్మం రీజియన్( ఖమ్మం, భద్రాద్రి కొత్త గూడెం, మహబూబాబాద్) పరిధిలో ఐదో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా గురుకులాల సమన్వయాధికారి ఎం. రాజ్య లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 21న జరిగిన ప్రవేశ పరీక్షలో ఎస్సీ కులానికి సంబంధించి ప్రవేశం పొందలేకపోయిన వారు మాత్రమే కౌన్సెలింగ్ కు హాజరు కావాలని తెలిపారు. ఐదవ తరగతి నుండి 9వ తరగతి వరకు ఈనెల 12న అంబేద్కర్ జూనియర్ కళాశాల ఖమ్మంలో ఉదయం 10 గంటలకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు .కేవలం ఎస్సీ కులానికి సంబంధించి అర్బన్, సెమి అర్బన్ , అంగవైకల్యం ( వారి సొంత పనులు వారే చేసుకోగలిగిన వారు ) వారికి మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు.

# మున్నేరు వరద బాధితులకు ఉచితంగా వాటర్ ట్యాంకుల ద్వారా త్రాగునీరు సరఫరా

## –చేసిన పల్లా కిరణ్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న పంపింగ్ వెల్ రోడ్, రామన్న పేట, రాజీవ్ గృహకల్ప, జలగం నగర్ , ధంసలాపురం , అగ్రహారం కాలనీ పద్మావతి నగర్ , మోతి నగర్ , బొక్కల గడ్డ , వెంకటేశ్వర నగర్ ప్రాంతాలలో నివసించే ప్రజలు వరదల్లో చిక్కుకొని పలు కష్టాలతో ఇబ్బంది పడుతున్న వారికి తమ వంతు సహాయంగా పల్లా కిరణ్ కుమార్ అద్వర్యంలో ఉచితంగా వాటర్ ట్యాంకుల ద్వారా త్రాగునీరు (మినరల్ వాటర్) సరఫరా చేశారు. ధైర్యం కోల్పోయిన వారికి మనోధైర్యాన్ని నింపి ఆసరాగా ఉంటానన్నారు.

# మేజర్ పంచాయతీ బీసీలకు కేటాయించాలి

## –కులగణన,జనాబా గణన చేయాలి

## –రాష్ట్ర యువజన ఉపాధ్యాక్షుడు పసుమర్తి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక మేజర్ గ్రామపంచాయతీ రిజర్వేషన్ బీసీలకు కేటాయించాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర యువజన ఉపాధ్యాక్షుడు పసుమర్తి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రమైన మేజర్ పంచాయతీ లో బీసీలు ఎక్కువగా ఉన్నారని అన్నారు.జనాభా లెక్కలు చేయకుండా ఏళ్ల తరబడి జాప్యం చేస్తున్నారని అన్నారు.ఇప్పటి వరకు జనాభా లెక్కలు తీయకపోవటం దారుణం అన్నారు.కులగణన, జనాబా గణన చేయాలని కోరారు.అన్ని రాజకీయ పార్టీల నాయకులు బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. నేలకొండపల్లి పంచాయతీ లో పోటీ చేసే బీసీలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.పంచాయతీ అభివృద్ధి కోసం నేలకొండపల్లి మేజర్ పంచాయతీ ని బీసీలకు కేటాయించాలని కోరారు.

# అంచనాల కమిటి చైర్మన్ పద్మావతిని సన్మానించిన

## –కాంగ్రెస్ పార్టీ పాలేరు డివిజన్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర అంచనాల కమిటి చైర్మన్ గా నియమితులైన కోదాడ ఎమ్మెల్యే ఎన్.ఉత్తమ్ పద్మావతి ని పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు,మోటాపురం సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు ఘనంగా సన్మానించారు. మంగళవారం కోదాడ లోని చైర్మన్.కోదాడ ఎమ్మెల్యే పద్మావతి నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందించారు. ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అను నిత్యం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తూ నీతి నిజాయితీగా మచ్చలేని నాయకురాలు గా ప్రజలను కాపాడుతున్నందుకు ప్రత్యేక దన్యావాదాలు తెలిపారు.అంచనాల కమిటి చైర్మన్ గా రాష్ట్ర ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరారు. ప్రత్యేకంగా శుభాకాంలు తెలిపారు.ఆయన వెంట వేమూరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించిన వైద్య సిబ్బంది

## –ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## –వైద్య అధికారి.ఆర్.శ్రావణ్ కుమార్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మంగాపురం,రాజారాంపేట, అజయ్ తండా గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాలను సందర్శించిన వైద్య అధికారి డాక్టర్ ఆర్ శ్రావణ కుమార్ మాట్లాడుతూ... ఇంటి పరిసర ప్రాంతంలో పాత కూలర్లు, ఫీజులు, వేస్ట్ డబ్బాలు ఉంటే వాటిలో నిల్వ కలిగిన నీరును శుభ్రపరచాలని సూచించారు.ఎక్కువగా డెంగ్యూ జ్వరాలకు అక్కడ పుట్టే దోమలే కారణం అన్నారు. పిల్లలకు కాచి చల్లార్చిన నీళ్లను మాత్రమే ఇవ్వాలని చెప్పారు. ఎలాంటి అనారోగ్యం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో సూపర్వైజర్స్ చంద్రశేఖర్, వీరన్న,సిస్టర్స్ రోహిణి,శ్రీదేవి, గ్రామపంచాయతీ సెక్రటరీ హరి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద ముంపు బాధితులను ఆదుకోవడంలో బి జె.పి ముందు వరుసలో వుంటుంది

## –రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో 5 సీట్లు గెలుస్తాం

## –బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**



విపత్తులు సంభవించినప్పుడు భారతీయ జనతా పార్టీ సహాయక కార్యక్రమాలు చేయడంలో ముందు వరుసలో ఉంటుందని, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శ్రీ శ్రీ హోటల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనా రాయణ అధ్యక్షతన జరిగిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తుఫాన్ బాధితులను ఆదుకోవాలని అనేదే సేవా చేసే పార్టీ అని 141 కోట్ల మందికి సేవ చేసేదే బిజెపి పార్టీ అని తెలిపారు.42 కోట్ల మందిని కోవిడ్ సమయంలో అదుకున్నా మన్నారు.2014 లో 11 కోట్ల మందికి సభ్యత్వం ఇచ్చిందని,2019 లో 18 వందల కోట్ల మంది ఓట్లు వేటయ్యడం తో 333 సీట్లు గెలుచుకోగలిగామన్నారు.బిజెపి పార్టీని ప్రజలు నమ్ముతున్నారని,81 కోట్ల మందికి 5 కేజీల బియ్యం పంపిణీ జరుగుతోందని ఇది గర్వించదగ్గ విషయం అని తెలిపారు.ఇతర దేశాలకు కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ ను సప్లై చేయగలిగామ నిబిఆర్ ఎస్,కాంగ్రెస్ లీడర్లు ఎవరైనా బయటకొచ్చి సేవ చేయలేదని విమర్శించారు.బిజెపి పార్టీ కార్యకర్తలు సేవ చేసేందుకు ముందంజలో ఉన్నారన్నారు.బిజెపి పార్టీ సేవ చేయడానికే పుట్టిందనిముస్లిం లకు వ్యతిరేకమని ప్రచారం చేశారని 370 ఆర్టికల్ ను రద్దు చేశాం. యాపిల్ పంటకు 5వేల కోట్ల మంజూరు చేసిందని,దేశం అభివృద్ధి గూర్చి ఆలోచించే కార్యకర్తగా కలర్ ఎగురవేసుకుని చెప్పొచ్చు అని పేర్కొన్నారు.పార్లమెంట్ ఎన్నికలో రాష్ట్ర వ్యాప్తంగా 77 లక్షల ఓట్లు నమోదయ్యాయని8 సీట్లు గెలుచుకొ న్నామని,ఖమ్మంలో లక్ష 18 వేల ఓట్లు నమోదయ్యాయంటే మాటలు కాదన్నారు.అధికారం లేకపోయినా,అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజల మన్ననలను పొందుతున్నాన్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 5 సీట్లకు,5 గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఖమ్మం జిల్లా పరిషత్ ను కూడా హస్తగతం చేసుకోవడంలో అక్చుర్య పడాల్సిన అవసరం లేదన్నారు.రైతుల రుణమాఫీ,మహిళల 2500,తులం బంగారం,అమ్మాయిలకు ఎలక్ట్రి కల్ స్కూటీలు, రేషన్ కార్డు లు ఏమైనయని రాష్ట్ర ప్రజలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు.123 స్కీమ్స్ రేషన్ కార్డు తో ముడిపడి ఉన్నాయని 4 వందల రకాల మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.వరద సహాయంలోరాష్టంలో మా అధికారం లేదని బిజెపి పార్టీ మంత్రులు, లీడర్లు ఇంట్లో పడుకోలేదన్నారు.30 కోట్ల రుణమాఫీ చేస్తామని సీఎం ప్రకటిస్తున్నారని,ఆపార్టీ నుంచి మీ పార్టీలోకి వస్తున్నారని,ఈటెల రాజేందర్,రాజేగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బయటకు వచ్చారని గుర్తు చేశారు.కోర్ట్ చెప్పే వరకు మీకు సోయి రావడం లేదని బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మీరు దొంగలని,మీరు దొంగలని మాట్లాడటం సిగ్గు చేటు అని అన్నారు. బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు పెరిగిందని చెప్పుకోవడం కాదు సేవ చేసే వారిని పార్టీలోకి తెచ్చి సభ్యత్వం ఇప్పిద్దామన్నారు.కొత్త వారిని పార్టీలోకి తీసుకొచ్చినాయకత్వం పెరిగే విధంగా ఆలోచన చేయాలన్నారు.అందరం కలిసి అంతర్భాగంగా పని చేయా లని పిలుపు నిచ్చారు.గల్లీ నుంచి ఢిల్లీ వరకు...బార్డర్ వరకు2వందల దేశాల వరకు బీజేపీ పార్టీ విస్తరిస్తోందనిఖమ్మంలో ఉన్న బిజెపార్టీ ప్రతి పోలింగ్ బూతు లో 2 వందల సభ్యత్వం తగ్గకుండా చేస్తే 3లక్షల పై చిలుకు చేయ గలుగుతామన్నారు. అలా సభ్యత్వ నమోదు చేస్తే అన్ని పదవులు సాధ్యమవుతాయని అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ , కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ నున్నా రవికుమార్, ఉప్పల శారద మంద సరస్వతి, విజయ రెడ్డి చావా కిరణ్ పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు మహిళలే కృషి చేయాలి

## – పలువురు వక్తల పిలుపు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

సమాజంలోని అసమానతలు , రుగ్మతలు తొలగిపోవాలంటే మహిళా సాధికారత అవసరమని ఆ మహిళా సాధికారతకు మహిళ లే ముందుకు వచ్చి కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక టీటీడీసీ భవనంలో తెలంగాణ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతి ని పురస్కరించుకొని వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి అధ్యక్షతన మహిళా రిజర్వేషన్లు బీసీ మహిళా కోటా అంశంపై జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. తొలుత దివంగత నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో మొదట ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహిళలకు ప్రకటించిన రిజర్వేషన్లను త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలలో బీసీ మహిళల శాతాన్ని బట్టి రిజర్వేషన్లను పెంచాలని సూచించారు. ఇటీవల మహిళ వైద్యురాలిపై జరిగిన అత్యాచారాన్ని తీవ్రంగా మహిళలు ముందుకు వచ్చి వీటిపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.బీసీ మహిళ రాజకీయ రిజర్వేషన్ వేదిక అధ్యక్షురాలు, రచయిత్రి దాసోజు లలిత మాట్లాడుతూ జనాభాలో అత్యధిక శాతంగా ఉన్న బీసీ బీసీ మహిళల కు చట్టసభలలో సముచిత ప్రాధాన్యత , సాధికారత లభించాలంటే ప్రస్తుతం మహిళలకు ప్రకటించిన 33 శాతం రిజర్వేషన్లు సరిపోవని , వారి జనాభా బట్టి , రిజర్వేషన్లను 60 శాతం వరకు పెంపొందించి , అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముస్లిం మహిళలు తమ సాధికారత కోసం తామే ముందుకు వచ్చి , కృషి చేయాలని పిలుపునిచ్చారు. విసికే పార్టీ తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ జిలకర శ్రీనివాస్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో తమ సాధికారతకు తమ రిజర్వేషన్ల సాధనకు సమాజంలోని అసమానతల నిర్మూలనకు మహిళలు తమ పోరాట పటిమను ప్రదర్శించాలని , ప్రస్తుతం ఆ పోరాటానికి సమయం ఆసన్నమైందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలు సంఘటితంగా ఈ దేశంలో ఉద్యమాలు నిర్మిస్తూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బీసీ మహిళ రాజకీయ రిజర్వేషన్ల వేదిక లీగల్ అడ్వైజర్ , అడ్వకేట్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రస్తుత పురుషాధిక్యత సమాజంలో స్త్రీ ,పురుష వివక్షతలు సహజమని , ఈ వివక్షత కారణంగా మహిళలపై వేధింపులు, అత్యాచారాలు , హత్యలు జరగటం సాధారణ అంశంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా సాగుతున్న ఈ వివక్ష లు , అసమానతల కు కారణం మనువాదమేనని పేర్కొన్నారు. మనువాద కారణంగా దెబ్బతింటున్న మహిళ ఐక్యత అనే విషయాన్ని గమనించి ,





మహిళలు తమ సాధికారతకు తామే కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి మాట్లాడుతూ మండలాలలో , నియోజకవర్గం కేంద్రాలలో ఇలాంటి సదస్సులు నిర్వహిస్తూ అక్కడి మహిళలను అవగాహన కలిగించడంతోపాటు వారిని చైతన్య పరచాలని , స్థానిక సంస్థలలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలు అధిక సంఖ్యలో ఎన్నిక అయ్యేవిధంగా, మహిళా రిజర్వేషన్ల లో ఈ సామాజిక వర్గాల మహిళలకు ప్రత్యేక కోటా కోసం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమితి గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమా మాట్లాడుతూ మహిళ సాధికారత తోనే మహిళల హక్కులు నెరవేరుతాయని , ఆ హక్కుల సాధనకు మహిళలు ముందుకు వచ్చి ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సామాజిక కార్యకర్త , రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణోతు బద్రు నాయక్ , జర్నలిస్టు శ్రీదేవి , సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి , వేదాంత మౌర్య , రాకేష్ తదితరులు ప్రసంగించగా వీర నారీమణుల ఆశయ సాధన సమితి , బీసీ మహిళ రాజకీయ రిజర్వేషన్ల వేదిక ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు ముందు మహిళలు నిర్వహించిన ర్యాలీ , సదస్సు సందర్భంగా పక్రుద్దీన్ బృందం ఆలపించిన గేయాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీసీ నాయకురాలు మారోజు సృజన , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక , వీర నారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు కిరణ్మయిమై , విజయ్ , రవీందర్ నాయక్ , శ్రీలత , మిగడ రామారావు, చందు, దామల్ల జయ, లలిత , రవి , గోపి, వీరన్న నాయక్ , శ్రీనివాస్ నాయక్ , లక్ష్మణ్ ,మాధవి , ప్రమీల ,నాగేందర్ , అరుణ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో పెద్దపులి సంచారం జరగలేదు

**-కల్లూరు అటవీ శాఖ అధికారి రామ్ సింగ్ వెల్లడి**

**- తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో జంతు పాదముద్రల సేకరణ చేస్తున్న అటవీశాఖ అధికారులు**

**- అడవి పిల్లి పాదముద్రలుగా ధ్రువీకరించిన అటవీశాఖ అధికారులు**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 10 :**

మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో పెద్దపులి సంచారం జరగలేదని , కల్లూరు అటవీశాఖ అధికారి రామ్ సింగ్ వెల్లడించారు. సోమవారం తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో గ్రామ వాగు పరివాహక ప్రదేశంలో పెద్దపులి ఆకారం గల జంతువు కనిపించడంతో ఓ రైతు విషయాన్ని హుటా హుటిన గ్రామ ప్రజలకు సమాచారం అందించాడు. దీంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురి అయిన విషయం పాఠకులకు విదితమే . అందులో భాగంగా గత రాత్రి చీకటిగా ఉండటంతో జంతు పాదముద్రల సేకరణకు అంతరాయం వాటిలిందని రామ్ సింగ్ తెలిపారు . దీంతో మంగళవారం ఉదయం అటవీశాఖ అధికారి రాంసింగ్ అటవీశాఖ బీట్





అధికారి ఎండి అజయ్ అలీ , భరత్ కుమార్లు క్షేత్రస్థాయిలో సదరు ప్రదేశానికి చేరుకొని జంతు పాదముద్రల సేకరణ చేయగా అవి అడవి పిల్లి పాదముద్రలు అని క్షుణ్ణంగా గ్రామ ప్రజలకు వారు వివరించారు . గ్రామంలో పెద్దపులి సంచారం జరగలేదని, ప్రజలు, సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను నమ్మి ఎవరు ఎటువంటి భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అటవీ శాఖ అధికారులు తెలిపారు .ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి రామ్ సింగ్, అటవీ శాఖ బీట్ అధికారి ఎండి అజయ్ అలీ, భరత్ కుమార్,తాళ్లూరు వెంకటాపురం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దొరల పెత్తనాన్ని ఎదురించిన వీరవనిత చాకలి ఐలమ్మ

**– చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ట్రాఫిక్ ఎస్సై నరేష్**



**కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్న్యూస్) –**

దొరల పెత్తనాన్ని ఎదురించిన వీరవనిత, అణగారిన శ్రమజీవుల పక్షాన పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని కొత్త గూడెం ట్రాఫిక్ ఎస్సై కె.నరేష్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన మహాయోధురాలు మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అన్నారు.

# ఈ నెల 12న జాంబియాకు మిమిక్రీ రమేష్



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) –**

ప్రముఖ మిమిక్రీ కళాకారుడు సీనియర్ జర్నలిస్ట్ మిమిక్రీ రమేష్ ఈ నెల 12వ తేదీన జాంబియా రాజధాని లుసాకాకు వెళ్లనున్నారు.. అక్కడి డ్రిల్లింగ్ కంపెనీస్ ఆధ్వర్యంలో నిర్వహించే గణేష్ ఉత్సవ కార్యక్రమానికి మిమిక్రీ రమేష్ కు ఆహ్వానం అందింది. ఈ నెల 13, 14 తేదీల్లో అక్కడ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమాలకు మిమిక్రీ రమేష్‌తో పాటు నల్లగొండ గద్దర్ నరసన్న, రేలారే గంగలు కూడా వెళుతున్నారు.. అక్కడి జాంబియా క్యాపిటల్ సిటీ లూసాక లో అలీమార్ పార్క్, రోడ్స్ పార్క్ లో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి.. 15వ తేదీన నిమజ్జనం కార్యక్రమం ఉంటుంది. తనను తోటి కళాకారులు నల్లగొండ గద్దర్ నరసన్న, గంగలను జాంబియా రాజధాని విశాఖకు ఆహ్వానించిన డ్రిల్లింగ్ కంపెనీస్ అధినేతలకు మిమిక్రీ రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.. కాగా తొలిసారి జాంబియాకు వెళుతున్న మిమిక్రీ రమేష్ ను పలువురు ప్రముఖులు అభినందించారు.

# మంచికంటి నగర్‌లో వరద బాధితులకు 25 కేజీల బియ్యం బేగ్ ల పంపిణీ



**ఖమ్మం, సూర్య బ్యూరో**

నాల్గవ డివిజన్ మంచికంటి నగర్ నందు వరదల వలన నిరాశ్రయులైన పేదలకు వంటికొమ్ము శ్రీనివాసరెడ్డి ఆద్వర్యంలో 25 కేజీల బియ్యం బ్యాగ్ లు నిత్యావసర సరుకులను తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్యఅతిదిగా విచ్చేసిబాధితులకు అందజేయటం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ ,యస్. కె ఇమామ్ ,సలవది వెంకన్న , కంచర్ల దయాకర్ ,కొట్టే సుధాకర్,బెల్లి కొండల్ ,భోగరాజు శ్రీనివాస్ ,గుండెపాక నర్సయ్య ,యిద్దగని వెంకన్న,బొల్లి రాములు,ఎలెందర్,ప్రసాద్,వేల్పుల వెంకన్న పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరణించిన పోలీస్ జాగిలం షైనీ

## – జిల్లా పోలీస్ శాఖకు పోలీస్ జాగిలం షైనీ అందించిన సేవలు మరువలేనివి

## – అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపీఎస్



**కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) –**
జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ జాగిలం గత నెల రోజులుగా బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మంగళవారం మరణించడం జరిగింది. ప్రేలుడు పదార్థాలను కనిపెట్టడంలో నైపుణ్యత కలిగిన షైనీ మరణించడం జిల్లాకు తీరని లోటని అడిషనల్ ఎస్పీ పంకజ్ పరితోష్ ఐపీఎస్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాలతో జాగిలం షైనికి ఘనంగా అంతిమ వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2014 సంవత్సరంలో జన్మించిన పోలీస్ జాగిలం షైనీ 2016లో జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్లో విధులలో చేరి సుమారుగా పది సంవత్సరాల పాటు తన సేవలను అందించడం జరిగింది. 30 కి పైగా పేలుడు పదార్థాలను గుర్తించిన ఘటనలో పాల్గొని సమర్థవంతంగా విధులను నిర్వర్తించిందని తెలిపారు. జిల్లాలో విఐపిల పర్యటనల్లో విధులు నిర్వర్తించడం, ల్యాండ్ మైన్స్‌ను గుర్తించడం వంటి సేవలను అందించిందని, ఎక్కువ శాతం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తన సేవలు అందించిందని తెలియజేసారు. అనంతరం షైనీ భౌతికకాయానికి పోలీసు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఓఎస్డి కార్యాలయంలోని డాగ్ స్క్వాడ్ నుండి అంతిమయాత్రగా బయలుదేరి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో షైనీకి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, 1టౌన్ సీఐ కరుణాకర్, అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు, ఆర్ఐ ఆపరేషన్స్ రవి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికులకు ఇచ్చిన హామీలు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు నెరవేర్చాలి - సిఐటీయు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–**
సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కార్మికులకు అనేకమైన డిమాండ్లను ముందుంచి మమ్ముల గెలిపించాలని ఏఐటియుసి, ఐఎన్టియుసి సంఘాలు కోరాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. 2023 సంవత్సరం డిసెంబర్ 27 తేదీన ఎన్నికల సందర్భంగా ఎన్నికలు ఎన్ని సంవత్సరాలు ఉండాలని యాజమాన్యం కార్మిక సంఘాలు సిఎల్సి సమక్షంలో సెంట్రల్ కోడ్ నిబంధనల ప్రకారం రెండు సంవత్సరాల కాల పరిమితి ఉండాలని ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల తదనంతరం కూడా సిఎల్సి రెండు సంవత్సరాల కాల పరిమితితో ఎన్నికల్లో మెజార్టీ ఓటింగ్ వచ్చిన సంఘానికి గుర్తింపు పత్రం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసిన యాజమాన్యం ఇవ్వకుండా కాలయాపన చేయడం జరిగిందన్నారు. ఏఐటియుసి , ఐ ఎన్ టి సి సంఘాలు గుర్తింపు హెూదా నాలుగు సంవత్సరాలకు ఇవ్వాలని యాజమాన్యాన్ని తిరకాసు పెట్టడంతో దిక్కుతోచని స్థితిలో యాజమాన్యం గుర్తింపు పత్రం ఇవ్వడం ఆలస్యం చేసింది. ఈ కారణంగా తొమ్మిది నెలల పాటు కార్మిక సమస్యలు స్ట్రక్చర్ సమావే శాలు, కమిటీలు లేక సమస్యలు నిలిచిపోవడం జరిగిందన్నారు. యాజమాన్యం సెంట్రల్ కోడ్ నిబంధనల ప్రకారం సిఎల్సి ఇచ్చిన రెండు సంవత్సరాల గుర్తింపు కాలపరిమితి పత్రం ఎన్నికలు జరిగిన కానుండి ఇవ్వకుండా తొమ్మిది నెలలు గడిచి పోయినాక ఇచ్చిన కానుండి రెండు సంవత్సరాల గుర్తింపు హెూదా ఇవ్వడం ఆశ్చర్యంగా ఉందని యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా గుర్తింపు హెూదా కలిగిన ఏఐటియుసి, ప్రాతినిధ్య సంఘం హెూదా కలిగిన ఐఎన్ యుటిసి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని పక్షంలో సిఐటియు చేపట్టే ఆందోళన పోరాటాలకు కార్మికులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

---

# కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి ముందుంటాము - ఏఐటి యూసి




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–**
హైదరాబాద్, సింగరేణి భవన్‌లో సింగరేణి ఛైర్మన్ అండ్ ఏం.డి, ఎన్. బలరామ్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటిసయూసి) గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎంఎల్ఏ, కూనంనేని సాంబశివ రావు కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) గుర్తింపు సంఘం హెూదా పత్రం ఇచ్చిన సందర్బంలో మంగళవారం శేషగిర్ భవన్‌లో యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికలు జరిగి 8 నెలలు గడిచినప్పటికి ధృవీకరణ పత్రాన్ని ఇవ్వకుండా తాత్సారం జరిపి, నిన్న రెండు సంవత్సరాల కాలపరిమితితో గుర్తింపు పత్రాన్ని ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. గతంలో గుర్తింపు సంఘం కాల పరిమితి 4 సంవత్సరాలు కొనసాగిందని, ఈ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికలకు ముందు ఉన్న సంఘం వారు 6 సంవత్సరాల వరకు కూడా గత ప్రభుత్వ చొరవతో కొనసాగారని ఇప్పుడు 2 సంవత్సరాల కాల పరిమితి సరైంది కాదని ఈ విషయం లో న్యాయ పోరాటం చేస్తామన్నారు. అంతే గాక సింగరేణి యాజమాన్యం ఏఐటి యూసి కి గుర్తింపు పత్రం అందించడంతో భాధ్యత తీరినట్లు కాదని, పెండింగు లో ఉన్న కార్మికుల సమస్యలు పరిస్కరించడానికి యాజమాన్యం అన్నీ స్థాయిల్లో గుర్తింపు సంఘం తో చర్చలు జరిపి గుర్తింపు సంఘానికి సహకరించి కంపెనీ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాదించుటకు అన్ని విధాల సహకరించాలని, కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో యూనియన్ సలహాదారులు దమ్మాలపాటి శేషయ్య, యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, ఆర్గ నైజింగ్ కార్యదర్శి జి. వీరస్వామి, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, కార్పొరేట్ ఆర్గ నైజింగ్ కార్యదర్శి నితిన్, ఏరియా బ్రాంచ్ సహాయ కార్యదర్శి జక్కుల గట్టయ్య, బ్రాంచ్ ఆఫీసు బేరర్ రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.

# గృహాలకు వినియోగించే గ్యాస్ వ్యాపార సంస్థలు వినియోగిస్తే చర్యలు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–**
గృహాలకు వినియోగించే గ్యాస్ ను వ్యాపార సంస్థలకు వినియోగించే వారిపై కేసులు నమోదు చేస్తామని కొత్తగూడెం సివిల్ సప్లై డీటీ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన స్థానికంగా ఉన్న పలు హెూటల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం హెూటల్ వారిని ఉద్దేశించి గృహాల కోసం వినియోగించే గ్యాస్ ను వ్యాపార సంస్థలకు వినియోగిస్తే క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం స్థానిక గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలోని రికార్డులను, స్టాక్ వివరాలను ఆయన పరిశీలించారు.

# సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి..

## –టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్యా కిశోర్ సింగ్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్యా కిశోర్ సింగ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం టిఎస్‌యు టిఫ్ సభ్యత్వ నమోదు క్యాంపెయిన్లో మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి, డిఏలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పిఈటి పండిట్స్ పోస్టులను అప్ గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని, సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ ని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డి. హరి, పూర్వ అధ్యక్షులు కె. వేంకటేశ్వర్లు, సోషల్ మీడియా కన్వీనర్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జనాభా దమాషా ప్రకారం ఎస్.సి.ల వర్గీకరణ అమలు చేయాలి



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్)–**
యస్.సి.వర్గీకరణను జిల్లా యూనిట్ తీసుకొని, జనాభా దమాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఎస్.సి.ల వర్గీకరణ అమలు చేయాలని మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు.జోగారావు జిల్లా కలెక్టర్ జితీష్ వి పాటిల్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం జోగారావు మాట్లాడుతూ మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు డా.పిడమర్తి రవి పిలుపు మేరకు కలెక్టర్‌ని కలిసి యస్.సి.వర్గీకరణను జనాభా దమాషా ప్రకారం వినతిపత్రం అందజేశామన్నారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి వినతిని తీసుకొని పోతామని తెలిపారన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గ్రేటర్ హైదరాబాద్ ఆర్‌టిసి మాదిగ ఉద్యోగుల జే.ఏ.సి.అధ్యక్షులు ఇస్రం.నరసింహారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్‌టిసి మాదిగ ఉద్యోగుల జే.ఏ.సి.జిల్లా అధ్యక్షులు జున్ను.రవి, స్టూడెంట్ వింగ్ నాయకులు వేల్పుల ముఖేష్ తదితరులు ఉన్నారు.

# మహిళలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాలు అరికట్టాలి

### మహిళా చట్టాన్ని ప్రతిష్ఠంగా అమలు చేయాలి...

### పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కెచ్చేల కల్పన...



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** మహిళలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాలు అరికట్టాలని,-మహిళా చట్టాన్ని ప్రతిష్ఠంగా అమలు చేయాలని పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కెచ్చేల కల్పన పేర్కొన్నారు. మంగళవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల పై జరుగుతున్న అత్యాచారాలకు పాల్పడుతున్న వారిలో నూటికి 99 శాతం మంది మద్యం, గంజాయి, డ్రగ్స్ మత్తులోనే చేస్తున్నారనేది నేర పరిశోధక శాఖ చెబుతుందని. అయినా పాలకులు, మద్యాన్ని ఒక ఆదాయ వనరు గానే చూస్తున్నారన్నారు. 1860 నుండి ఇప్పటివరకు ఎన్ని చట్టాలు చేసినా కాగితాలకే పరిమితం అయిపోతున్నాయన్నారు. అదేవిధంగా గృహింస 498 చట్టం కూడా అమలు చేయడంలో వెనకబడి ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షురాలు వై సావిత్రి మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులు ఫ్రీ బస్సుల పేరుతో పాడైపోయిన బస్సులను నడుపుతున్నారని బస్సులు తగ్గించి డీలక్స్, సూపర్ లగ్జరీలు పెంచారని కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, మారుమూల ప్రాంతాలకు కూడా బస్ సౌకర్యం కల్పించాలన్నారు. వైద్య సౌకర్యాల కల్పించాలని డెంగ్యూ చికెన్ గునియా తదితర వ్యాధుల్ని అరికట్టడానికి గ్రామీణ ప్రాంతాల్లో విద్య పాదపాదికన వైద్య బృందాలు పర్యటించాలని ఏరియా ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జనరల్ బాడీ సమావేశంలో పి ఓ డబ్ల్యు ప్రగతిశీల మహిళా సంఘం నూతన డివిజన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండ భవాని,డివిజన్ అధ్యక్షురాలు మునిగేలా మహేశ్వరి,ఉపాధ్యక్షులు వెంకట నర్సమ్మ, సహాయ కార్యదర్శి సిమిడి సుజాత, కోశాధికారి ఆర్ శారద, కమిటీ సభ్యులు ఎస్.కె మైమదా, పూజారి సామ్రాజ్యం, కల్లూరి చంద్రమ్మ, మరో ముగ్గురిని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాసరి సాయి, మునిగేల శివ, ప్రశాంత్, కొండ కౌశిక్ కుమారి, ఓ కోటేశ్వరమ్మ, చిన్న తల్లి రేవతి, శాంతక్క, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి

### ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్



**కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) –** తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ్‌తో పాటు పోలీస్ అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ సెప్టెంబరు 26,1895 లో జన్మించి చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి అని తెలిపారు. వెనుకబడిన కులంలో జన్మించి కులవృత్తే జీవనాధారంగా జీవిస్తున్న చాకలి ఐలమ్మకి దళారులతో ఎదురైన అవమానాలకు ఎదురొడ్డి వారిపై నిర్విరామ పోరాటం చేసి దొరల పాలనకు చరమగీతం పాడిన వీరమహిళ అని అన్నారు. ఆమె పోరాటంతో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని తెలిపారు. 10.09.1985లో మరణించిన ఐలమ్మ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. ఆమె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమ సమాజ స్థాపన కోసం బాధ్యతగా తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, సీఐ శ్రీనివాస్, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు, ఎంటిఓ సుధాకర్, కార్యాలయ ఏవో జయరాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట పటిమ భావితరాలకు స్ఫూర్తిదాయకం

### ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య



**ఇల్లందు, సూర్య (మెజర్ న్యూస్)-** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ బలహీన వర్గాల కుటుంబంలో జన్మించి ఐలమ్మ తన భర్తతో కలిసి కుటుంబ పోషణ కోసం కౌలుకి భూములు తీసుకొని సాగు చేస్తున్న సమయంలో విసునూరు దేశ్ ముఖ్ రాపాక రామచంద్ర రెడ్డి దౌర్జన్యాలను,కిరాయి సైన్యమును, రజాకార్లను, పోలీసులను ఎదిరించిన క్రమంలో తన కుటుంబం ఆర్థికంగా నష్టపోయిన, కుటుంబ సభ్యులను చిత్రహింసలకు గురి చేసి జైలు పాలు చేసిన తాను మాత్రం మాత్రం మొక్కవోని ధైర్యంతో జనగామ ప్రాంతంలో పేదల పక్షాన పోరాటాన్ని కొనసాగించిన ఐలమ్మ పోరాటపటిమ తరతరాలకు స్ఫూర్తిదాయకమని ఐలమ్మ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు జి శేఖర్, టీ ప్రభాకర్ రావు, డాక్టర్ బి. శ్రీదేవి, డాక్టర్ బి. నాగేశ్వరావు, పి. కృష్ణవేణి, డాక్టర్ ఎం వెంకటేశ్వర్ రావు డాక్టర్ రాకేశ్ శ్రీరామ, పి వెంకటేశ్వర్లు, టి రాజు, బి సరిత, టి. సురేంద్ర కుమార్, ఎస్ ఈశ్వర్, యం రాజు,డి వెంకటేశ్వర్లు, టి టి విపి లక్ష్మణరావు, వై. సుజాత, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### తెలంగాణ జన సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ శంకర్ రావు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ జన సమితి పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్రావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ జన సమితి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు ప్రొఫెసర్ కోదండరాం గారి కి బాసటగా నిలిచి టీజెయస్ పార్టీ ని మండల గ్రామ స్తాయి వరకు నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు.గత పది ఏళ్లుగా టిఆర్ఎస్ పాలన ప్రజా కంటకంగా మారిందని బీసీలు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 27% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పొందితే టిఆర్ఎస్ ప్రభుత్వంలో 18% కి తీసుకొచ్చారని దేశం లో బీహార్ తరహా కుల గణన చేసి బీసీ లకు న్యాయం చేకూరాలని కాంగ్రెస్ పాలిత రాష్టాలు ఐన కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, రాష్టాలలో కామారెడ్డి రెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసి ఎన్ని కల లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలాలి డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ షేక్ సర్దార్, ఖమ్మం టౌన్ కో ఆర్డినేటర్ బెల్లంకొండ నాగేశ్వరావు, గుండాల మండల అధ్యక్షులు గొల్లపల్లి రమేష్, నాయకులు గడ్డం రాములు గడ్డం భద్రయ్య పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు రైన్‌కోట్, నూనె, సబ్బులు పంపిణీ

### మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెం మునిసిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్‌స్వామి, కౌన్సిలర్ల సహకారంతో రైన్ కోట్లు, నూనెలు సబ్బుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఏటా వారికి సమకూర్చవలసిన రైన్ కోట్లు, నూనె సబ్బులు క్రమం తప్పకుండా ఇప్పించడం జరుగుతుందని, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం విషయంలో కొత్తగూడెం మునిసిపల్ కౌన్సిల్ ఎల్లప్పుడూ ముందే ఉంటుందని, కొత్తగూడెం పట్టణం స్వచ్ఛ కొత్తగూడెం పట్టణంగా రూపుదిద్దడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని, వారిని గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని వారన్నారు. ఈ కౌన్సిల్ ఏర్పడ్డ దగ్గరి నుండి పారిశుద్ధ్య కార్మికులకు రెండు పర్యాయాలు వేతనాలు పెరిగాయని, వారు అందించే సేవలకు వారి వేతనాలు మరింతగా పెరిగే విదంగా కృషి చేయడంలో కొత్తగూడెం మునిసిపల్ కౌన్సిల్ ఎప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా వారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహించే సమయంలో పూర్తి అప్రమత్తంగా ఉంటూ, జాగ్రత్తలు పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జమలయ్య, మేనేజర్ ప్రసాద్, డిఈ రవికుమార్, ఆర్ఓ రవీందర్, మ్యూనిసిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# వినాయక మండపం వద్ద ఘనంగా కుంకుమ పూజలు

### వివిధ రూపాల్లో భక్తులకు కనువిందు చేస్తున్న గణనాథుడు



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు కుంకుమ పూజలు మహిళలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అయ్యన్నపాలెం బాలు పంతులు రైస్ మిల్ బజార్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కుంకుమ పూజలను గ్రామ పురోహితులు విప్పర్ల వేణు శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల ప్రజలు నవరాత్రోత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకొంటున్నారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో గణనాథుడి మండపాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. వివిధ రూపాల్లో కొలువు దీరిన వినాయకులను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో వినాయక మండపం కమిటీ నిర్వాహకులు నాగరాజు, కర్నాటి రంగబాబు, మల్లెం వెంకటేశ్వర్లు, కంభంపాటి సత్యనారాయణ, కంభంపాటి రామారావు, కామినేని నాగేశ్వరరావు, యామిని వీరభద్రం, ఆకుల రవి, ఆకుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాటం ఓ మైలురాయి అని ఐలమ్మ స్ఫూర్తితోనే ఉద్యమం ఉధృతమై తెలంగాణ విముక్తి అయిందని తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి గోపగాని శంకర్రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో చాకలి (చిట్యాల) ఐలమ్మ 39 వ వర్ధంతి సభ గడ్డం లాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెట్టి చాకిరి విముక్తి కోసం దొరల ఆగడాలను వ్యతిరేకించి ఆంధ్ర మహాసభలో చేరి ఉత్పత్తి వర్గాలను ఒకటి చేసి దొర రామచంద్ర రెడ్డికి వ్యతిరేకంగా పోరాటం చేసి విజయం సాధించడమే కాకుండా ఇతర సంస్థనాలన్నీ ఒకటి చేయడంలో ఆమె పోరాటం ఓ మైలురాయని అన్నారు. 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన వీరనారి మనీ అని అన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి అనేక అసమానతలు ఎదుర్కొన్న వీరనారీ చాకలి ఐలమ్మ అని అన్నారు. నేటి పాలకులు అలాంటి వీరవనిత వర్ధంతిని అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఐలమ్మ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే ఆజాద్, నరసింహారావు, గడ్డం శ్రీను, కోడూరి జగన్, టీ నాగరాజు, గడ్డం సత్యం, గడ్డం నరేష్, గడ్డం భద్రయ్య, పిల్లి కృష్ణ, గడ్డం రమేష్, గడ్డం పాపయ్య, రాంబాబు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మిడ్డే మీల్స్ కార్మికులకు రూ.10వేల వేతనం హామీని అమలు చేయాలి

### బకాయి బిల్లు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్

### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా






**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన రూ.10వేల వేతన హామీని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ అనుబంధ మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయము ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయి అధికారం చేపట్టి తొమ్మిదినెలకు గడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు మేనిఫెస్టోలో పేర్కొన్న రూ.10వేల గౌరవ వేతనం అమలుచేయడం లేదన్నారు. పాఠశాలల్లో వంటా వార్పు పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించి కార్మికులకు అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తోందని, ఈ ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని, బకాయి బిల్లులు తక్షణమే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్ , సత్తెనపల్లి విజయ లక్ష్మి, పుష్ప. మంగ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# సింగభూపాలెం చెవుకట్ట పటిష్టం చేసేందుకు కృషి జరుగుతోంది





### గతపాలకుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదకర స్థాయికి చేరిన చెరువుకట్ట

### నీటిపారుదల శాఖ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

### సింగభూపాలెం చెరువు కట్టను సందర్శించిన సిపిఐ బృందం

**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)-** సుజాతనగర్ మండల, పరిసర గ్రామాల రైతులకు ప్రధాన నీటివనరుగా ఉన్న సింగభూపాలెం చెరువు కట్టను పటిష్టం చేసి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని, ఇప్పటి వరకు జరిగిన నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించి రైతులకు న్యాయం చేస్తామని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మండలంలోని సింగభూపాలెం చెరువు కట్ట, పరివాహక ప్రాంతాలు, వ్యవసాయ భూములను మంగళవారం సిపిఐ ప్రతినిధివరుండం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ చెరువు పరివాహక రైతులు అధైర్య పడొద్దని సూచించారు. చెరువుకట్ట పరిస్థిని ముందస్తుగానే గుర్తించి ఇటీవల స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నీటి పారుదల శాఖా అధికారులతో మాట్లాడి నివేదిక సిద్ధం చేయలని ఆదేశించినట్లు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంవల్ల చెరువుకట్టకు ఇలాంటి దుస్థితి ఏర్పడిందని, రూ.26 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించి కుంగిపోతోందని, ఈ పనుల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జిల్లాతోపాటు నియోజకవర్గంలో సీతారామ ప్రాజెక్టు నీటి పారుదలకు కూనంనేని కృషి చేస్తున్నారని, అదేవిదంగా చెరువును పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. అధివర్షాలవల్ల చెరువుకట్ట కృంగిపోయిందన్నారు. ప్రజలకు, రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని నీటిపారుదల అధికారులకు సూచించారు. మిర్చి వరి పత్తి కూరగాయలు ఉద్యానవన పంటలకు వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు వ్యవసాయ అధికారులు సర్వే చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, జిల్లా సమితి సభ్యులు చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వర్లునాయకులు భాగం శేషభూషణం, తాళ్లూరి పాపారావు, తాళ్లూరి ధర్మారావు, పొదిల శ్రీనివాసరావు, వీర్ల మల్లేష్ ఏఐటీయూసీ, బొడ్డు కేశవరావు, కొమారి కృష్ణ, మూడు గణేష్, భాగం కృష్ణ, దండు నాగేశ్వరరావు, గడ్డం రాజేందర్, దండు సురేష్, ఆకుల వెంకన్న, శీలపోగు సురేష్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు జరపండి

### ఈనెల 21న హైద్రాబాద్లో రాష్ట్ర స్థాయి తెలంగాణ విలీన దినోత్సవ సభ

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** నిజాం రాజుకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు నడిపించి తెలంగాణకు విముక్తి కలిగించి విశాల భారతంలో విలీనం చేసిన నాటి కమ్యూనిస్టు పోరాట యోధులు, అమరవీరులను స్మరించుకుంటూ సెప్టెంబర్ 11 నుంచి 17వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నుంచి మంగళవారం గూగుల్ మీట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ నిజాం రాచరిక పాలనలో వెట్టిచాకిరి, అంటరానితనం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, కటిక దారిద్ర్యం హైద్రాబాద్ రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ఆంధ్ర మహాసభ సంఘటిత ఉద్యమాలకు పిలుపునిచ్చి నిజాం రాచరిక వ్యస్థను కూల్చివేయడం జరిగిందని, ఈ మహెూద్యమంలో ఎందరో కమ్యూనిస్టులు, ఉద్యమకారులు నేలకొరిగారని వారి త్యాగాలను నేటితరానికి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. నాడు రైతాంగ పోరాటంలో పంచిన భూముల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మూడో వంతు కూడా పంచలేదని విమర్శించారు. కొంత మంది అవకాశవాదులు పోరాటాన్ని తామే చేసినట్లుగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సాయుధ పోరాటానికి తామే వారసులమంటూ బిజెపి నాయకులు రాజకీయంగా లబ్దిపొందేందుకు ప్రయత్నిస్తున్నారని, తెలంగాణ విముక్తికోసం త్యాగాలు చేసిందెవరో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 11 నుంచి 17వరకు గ్రామగ్రామాన ఉత్సవాలు నిర్వహించి సభలు, సమావేశాలు, జెండావిష్కరణ కార్యక్రమాలు చేపట్టి నాటి కమ్యూనిస్టుల స్ఫూర్తిని చాటాలని, సెప్టెంబర్ 21న హైద్రాబాద్ లో జరిగే తెలంగాణ విలీన దీనోత్సవ సభకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# 16వ వార్డులో మున్సిపల్ కమిషనర్ విస్తృత పర్యటన

**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-** మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెంలో ఎమ్మెల్యే కుణంనేని సాంబశివరావు ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ శేషంజన్ స్వామి మంగళవారం 16వ వార్డులో విస్తృతంగా పర్యటించారు.దీనిలో భాగంగా రిపోర్టర్స్ కాలనీ లోని రోడ్డు ఆగిన పనులను స్వయంగా చూసి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే రాజీవ్ గృహకల్పలో శిథిలావస్థకి వచ్చిన ఇండ్లను పరిశీలించి అక్కడి డ్రైనేజీ వ్యవస్థ పరిస్థితిని పరిశీలించారు. అలాగే వార్డులో ఉన్న కొన్ని రోడ్డు డ్రైనేజ్ పనులను పరిశీలించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోయి తన వంతు సహకారం అందిస్తానని రాజీవ్ గృహకల్ప ప్రజలకు హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంట మాజీ వార్డు కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ సానిటరీ ఇన్స్పెక్టర్ వీరభద్ర చారి, వార్డు జవాన్ లక్ష్మణ్, లింగయ్య



, పవన్ సతీష్, శ్రీను వార్డు ప్రజలు, తదితరులు ఉన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తి ఈ తరానికి ఆదర్శదాయకం - ఎంఎల్ఏ జారె



**దమ్మపేట,సూర్య (మేజర్‌న్యూస్)-** తెలంగాణ ఉద్యమకారిని వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ) వర్ధంతి వేడుకలుమంగళవారం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో 5 మండలాల ప్రజలు పలు సమస్యలు ఎమ్మెల్యేకి విన్నవించారు. ప్రతిఒక్కరి సమస్యపట్ల సానుకూలంగా స్పందించి సాధ్యమైన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. అయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత అని ఎమ్మెల్యే కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా ప్రతి ఏటా నిర్వహిస్తుందని తెలిపారు. చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తి ఈ తరానికి ఆదర్శదాయకమన్నారు.

## సింగభూపాలెం ప్రాజెక్టు ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం సోసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు ఆధ్వర్యంలో, సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సింగభూపాలెం ప్రాజెక్టు సందర్శన కార్యక్రమానికి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రాజెక్టును సందర్శించి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగభూపాలెం ప్రాజెక్టు ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించినప్పటికీ చెక్కు చెదరకుండా ఉందని అన్నారు. ఆనాడు నిర్మించిన ఇంజనీరింగ్ కళ, నైపుణ్యంకు నిదర్శనం అని కొనియాడారు. గతంలో సింగభూపాలెం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించారని కానీ వచ్చిన నిధులతో చేసిన పనుల్లో అనేక అక్రమాలు, అవకతవకలు జరిగి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సింగభూపాలెం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని, అధికారులతో సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయించి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ రఘు రాంరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, సహకారంతో తెలంగాణ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు లకు పూర్తి నివేదికను సమర్పించి ప్రత్యేక నిధులను మంజూరు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భద్రం, కిసాన్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి శ్రీనివాస్, పైడా ప్రసాద్, నాగార్జున, జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగం పిచ్చిరెడ్డి, భాగం.మోహన్ రావు, రాచబంటి. బాబు,ఎట్టి.బాష్కర్, పెద్దమళ్ళ.రాములు, గరిక. సాంబయ్య, బైరు.సాంబయ్య గరిక.జయరాజు, నర్రా.అజయ్, గురిజాల సీతయ్య, భద్రూ, అమ్ము, చిమట నాగేశ్వరావు, నాగయ్య, శ్రీను, జిల్లా యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె అబిద్, సెక్రటరీ కోటేష్ నాయక్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి. కరీమ్ పాషా, యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు, ప్రసాద్, సూరయ్య , కోటి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్







### చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళి

### మాజీ ఎంఈఓ మద్దిశెట్టి వెంకటేశ్వరావు కు సన్మానం

**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)** వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ విస్తృతంగా పర్యటించారు. గుండెపుడి రామచంద్రపురం గ్రామాల మధ్య మేడికుంట చెరువును సందర్శించారు.గుండెపుడి లో గోరింట్ల వెంకట్రావు అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకొని వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాపకొల్లు గ్రామ కూడలి వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనేక విశిష్ట పురస్కారాలు అందుకున్న విశ్రాంత ఉపాధ్యాయులు, మాజీ ఎంఈఓ మద్దిశెట్టి వెంకటేశ్వరావు నివాసానికి వెళ్లి మద్దిశెట్టి దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్,వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,నున్న రంగారావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు,నర్వనేని పుల్లారావు, ధారావత్ రాంబాబు, పోతురాజు నాగరాజు,లకావత్ లచ్చు నాయక్, పాపకొల్లు మాజీ ఎంపీటీసీ స్వాతి, బాబు, మాచినేని సత్యం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, మిరియాల కిరణ్ కుమార్, రాంజీ,తోట శ్రీను, రాందాస్ నాయక్, పనితి వెంకటేశ్వర్లు, మాదుగుల నాగరాజు, రామ్ శెట్టి నాగేశ్వరరావు,కొల్లిపాక వెంకటేశ్వర్లు, కంచర్ల హరీష్, కళ్యాణపు నరేష్, చిట్టిబాబు,జవ్వాది నాగేశ్వరరావు, ధర్మరాజుల వెంకటనారాయణ, రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, భూక్య అమ్ము, కొదుమూరి కోటేశ్వరరావు, తాళ్లూరు అచ్చయ్య, నిమ్మటూరి వీరయ్య, స్వామి, మద్దిశెట్టి వంశీ, భూక్య అనిల్, రఘు, ధరావత్ నాగేశ్వరావు, పూర్ణకంటి నాగేశ్వరావు, పురేటి తిరుపతిరావు, ఆరిగెల నరసింహారావు, రామిశెట్టి నరేంద్ర, నాగరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సింగరేణికే బొగ్గును తవ్వే హక్కు ఉండాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

### సిపిఎం ఆధ్వర్యంలో సభ, సంతకాల సేకరణ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)-** కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రాబోయే కాలంలో సింగరేణికి బొగ్గు బ్లాక్లు లేకుండా ఉంటే క్రమంగా మూతపడే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని, కార్పొరేట సంస్థలకు అనుగుణంగా వేలంపాట విధానం తీసుకోవచ్చి, సింగరేణికే ఆటంకాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్న బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ప్రజానీకం ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. మంగళవారం సిపిఎం కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన సభ, సంతకాల సేకరణ కార్యక్రమాల్లో అన్నవరపు కనకయ్య మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో క్రమంగా పెడుతూ ఒక్కొక్క ప్రభుత్వ సంస్థలు కార్పొరేట్ సంస్థలకు ముట్ట చెబుతూ ప్రజల్ని మోసం చేస్తూ ఉన్న కేంద్ర బిజెపి ప్రభుత్వంపై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలను కల్పిస్తూ ఈ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సింగరేణి ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా తాకట్టుపెట్టి ప్రజల జీవితాలతో, కార్మికుల శ్రమతో ఆటలాడే కర్కశ బీజేపీ ప్రభుత్వం పై పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా పరిపాలన చేస్తే తీవ్ర పరిణామాలను చవిచూడక తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేస్తున్నప్పటికీ కేంద్రంలో బిజెపి పై సింగరేణి బొగ్గు బావుల విషయంలో మరింత ఉద్యమాలను ఉధృతం చేసే విధంగా పోరాటం చేయాలని ఆయన గుర్తు చేశారు. సిపిఎం పార్టీ, ప్రజా సంఘాలు ఇప్పటికే బొగ్గు బ్లాక్లను ప్రైవేటుకరణకు వ్యతిరేకంగా దశల వారి ఉద్యమాలు చేస్తున్నారని తెలిపారు. 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన సింగరేణి ఒక్క కలం పోటుతో బొగ్గు బ్లాక్లను ప్రైవేటుపరం చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని కచ్చితంగా ఐక్య పోరాటాలు కొనసాగుతాయని ఆయన అన్నారు. సభ అనంతరం సంతకాల సేకరణ చేయడం జరిగింది. తద్వారా ప్రజలు తమ నిరసనను తెలియజేయాలని బొగ్గు బ్లాక్ లకు సింగరేణి కేటాయించాలని, కోరుతూ జరుగుతున్న ఈ పోరాటంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, పట్టణ కమిటీ సభ్యులు డి వీరన్న, జునుమాల నగేష్, ఎమ్మెస్ ప్రకాష్, వై వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ ,గేమ్స్ అసోసియేషన్ కమిటీ ఎంపిక



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియా జిఎం ఆదేశానుసారం ఈ సంవత్సరం 2024-25 నకు గాను కొత్తగూడెం ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్, గేమ్స్ అసోసియేషన్ కో ఆర్డినేటర్, జనరల్ కెప్టెన్ , వివిధ స్పోర్ట్స్ కెప్టెన్ ల నియామకాల కొరకై కమిటీ సమావేశం కొత్తగూడెం ఏరియా డీజీఎం(పర్సనల్) బి. శివ కేశవరావు సమక్షంలో నిర్ణయించడం జరిగింది.ఈ కమిటీ సమావేశంలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గా జే. రాంబాబు, జనరల్ కెప్టెన్ గా కే. నాగమోహన్ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జున రావు, కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, స్పోర్ట్స్ హానరరీ సెక్రటరీ ఎం శ్రావణ్ కుమార్ డివై. పిఎం, ఏఐటీయూసీ జి. వీరాస్వామి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్. కే గౌస్, ఫిట్ సెక్రటరీ జిఎం ఆఫీస్ సిహెచ్ సాగర్ ,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మేడికుంట చెరువును సందర్శించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

### కట్టకు శాశ్వత పరిష్కారం చూడాలని అధికారులకు ఆదేశం



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని గుండెపుడి గ్రామ మేడికుంట చెరువుకు సోమవారం గండి పడడంతొ మండల అధికారులు పూడ్చివేశారు. చెరువుకు గండి పడిన సమాచారం తెలిసిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మంగళవారం చెరువుకు గండి పడిన ప్రాంతాన్ని పరిశీలంచారు. గ్రామ రైతులతొ మాట్లాడి మేడికుంట చెరువు కట్ట నిర్మాణపై వాకబు చేశారు. మండల ఇరిగేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి చెరువు కట్ట కొంతమేర మరమ్మతుకు గురైందని, మేడికుంట చెరువు నీరు ఆధారంగా మూడు గ్రామాలకు చెందిన రైతులు వరి పంటను సాగు చేశారని అధికారులకు తెలిపారు. మేడికుంట చెరువు కట్టకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, మాలోత్ మంగీలాల్, ధరావత్ రాంబాబు, కళ్యాణపు నరేష్, కంచర్ల హరీష్, సూరిబాబు, ఎండపల్లి చిట్టిబాబు, గాదె కృష్ణయ్య, మాజీ సర్పంచ్ బానోతు నరసింహారావు, ఆనగంటి ధనమయ్య, నవీన్ రాథోడ్, నర్వనేని పుల్లారావు, వేల్పుల నరసింహారావు, మిరియాల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.